WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్యక్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి


ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

పేజీలు :8

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం





# చరిత్ర ఘనం..
# శిథిల జ్ఞాపకం

ములుగు అభయారణ్య గర్భం వందల ఏళ్ల చరిత్రను పదిలంగా దాచుకుంది. ఎక్కడ తడిమి చూసినా.. తవ్వి శోధించినా అడుగడుగునా విస్తుగొలిపే వింతలు, విశేషాలే కనిపిస్తాయి. ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపుతో కీర్తిపొందిన రామప్ప దేవాలయం కంటే పురాతనమైన చరిత్ర సాక్ష్యాలు అనేకం శిథిల జ్ఞాపకాలుగా ఉన్నాయి. తాడ్వాయి మండలంలోని దామెరవాయి, మంగపేట మండలంలోని మల్లూరు అడవుల్లో వెలుగుచూసిన డోల్మన్ సమాధులు ఆదిమ మానవుడి ఆనవాళ్లకు దారి చూపిస్తాయి.

# ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా..



**అంగన్‌వాడీలు వేదికగా పోషణమాసానికి శ్రీకారం**

**ఈనెల 30వరకు 695కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు**

**పోషకాహారం ప్రాధాన్యతపై మహిళలకు అవగాహన**

**జఫర్‌గడ్**

చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యసంరక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుడుతు న్నాయి. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడంతో పాటు పౌష్టికాహారాన్ని -మిగతా2లో

# చరిత్ర ఘనం.. శిథిల జ్ఞాపకం..

**ములుగు :** ములుగు అభయారణ్య గర్భం వందల ఏళ్ల చరిత్రను పదిలంగా దాచుకుంది. ఎక్కడ తడిమి చూసినా.. తవ్వి శోధించినా అడుగడుగునా విస్తుగొలిపే వింతలు, విశేషాలే కనిపిస్తాయి. ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపుతో కీర్తిపొందిన రామప్ప దేవాలయం కంటే పురాతనమైన చరిత్ర సాక్ష్యాలు అనేకం శిథిల జ్ఞాపకాలుగా ఉన్నాయి. తాడ్వాయి మండలంలోని దామెరవాయి, మంగపేట మండలంలోని మల్లూరు అడవుల్లో వెలుగుచూసిన డోల్మన్ సమాధులు ఆదిమ మానవుడి ఆనవాళ్లకు దారి చూపిస్తాయి. ఇదే తరహాలో అత్యంత విశిష్టమైన రాతి నిర్మాణమొకటి ములుగు మండలం కొత్తూరు సమీపంలోని దేవునిగుట్టపై ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన కంబోడియాలోని ఆంగ్‌కోర్ వాట్ నిర్మాణ శైలిలో ఉండే ఈ ఆలయం ప్రస్తుతం శిథిలావస్థలో దర్శనమిస్తోంది. నాలుగు దశాబ్దాలుగా ఈ కట్టడంపై విస్తృత పరిశోధనలు జరుగుతుండగా పరిరక్షణ, పునరుద్ధరణకు అడుగులు ముందుకు సాగడంలేదు. తాజాగా అటవీశాఖ ఆధ్వర్యంలో గుట్టపైకి మెట్ల మార్గాన్ని నిర్మిస్తుండటం ఈ ఆలయ మనుగడపై ఆశలు పెంచుతోంది.

**ఆరో శతాబ్దం నాటి నిర్మాణం..**

ములుగు జిల్లాకేంద్రానికి 18కిలోమీటర్ల దూరంలోని కొత్తూరు గ్రామ శివారులోగల దేవునిగుట్టపై ఈ రాతి నిర్మాణం ఉంది. వందేళ్లక్రితమే ఈ ఆలయం వెలుగులోకి వచ్చినా చుట్టూ ఉన్న దట్టమైన అడవిలో క్రూరమృగాల సంచారం ఎక్కువగా ఉండటంతో ప్రజలెవరూ అటువైపునకు వెళ్లేవారు కాదు. అయితే గత మూడు దశాబ్దాలుగా దీనిపై విస్తృత చర్చ జరుగుతోంది. గత పదేళ్ల కాలంలో దేశ విదేశాలకు చెందిన పురావస్తు, చరిత్ర పరిశోధకులు వచ్చివెళ్లారు. చూసిన వారంతా ఒకింత సంభ్రమాశ్చర్యానికి లోనయ్యారు. ఆంగ్‌కోర్ వాట్ ఆలయం నమూనాలో ఉండటాన్ని గుర్తించి.. 6, 7శతాబ్దాల కాలంలో నిర్మించి ఉంటారని, విష్ణుకుండినుల కాలంలోని శైలిని పోలి ఉందని అభిప్రాయపడ్డారు. దక్షిణ ఆసియాలోని పురాతన కట్టడాలపై పరిశోధన చేస్తున్న బ్రిటన్‌కు చెందిన చరిత్రకారుడు ఆడమ్ హార్డీ, జర్మనీకి చెందిన కొరీనా, ఇటలీకి చెందిన ఆండ్రీతోపాటు దేశీయ పరిశోధకులు అనేకమంది దేవునిగుట్ట ఆలయాన్ని సందర్శించి చరిత్ర లోతుల్లో అన్వేషించారు. యావత్ భారత దేశంలోనే ఇలాంటి నిర్మాణం ఎక్కడాలేదని తేల్చిచెప్పారు. ఫొటోలు, వీడియోలు తీసుకొని వెళ్లి ఇంకా అధ్యయనం జరుపుతూనే ఉన్నారు.

**శిథిలావస్థలో ఆలయం**

దేవునిగుట్ట ఆలయం నిర్మాణం చూడగానే మనసును కట్టి పడేస్తుంది. ఆ శైలి ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతోంది. 30మీటర్ల ఎత్తులో ఉండే ఈ ఆలయం రాతి ఇటుకలను పేర్చినట్లు కనిపిస్తుంది. శైవం, వైష్ణవం కలబోతగా శిల్పాకృతులున్నాయి. తాండవం చేస్తున్నట్లుగా పరమశివుడు, నిలువెత్తు విష్ణుమూర్తి, దేవతల ఆకృతులు కనిపిస్తాయి. అనేక రాళ్లపై దేవతామూర్తుల రూపాన్ని చెక్కి వరుసక్రమంలో పేర్చిన తీరు ఆనాటి మేధస్సుకు అద్దం పడుతోంది. కాలక్రమంలో ఆలయం శిథిలావస్థకు చేరగా.. గోపురం పైభాగం ధ్వంసమై వర్షపునీరు లోపలికి చేరుతోంది. చెట్లు పెరగడం, తీగలు అల్లుకోవడంతో రాళ్లమధ్య పగుళ్లు వచ్చాయి. 60నుంచి 70ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ప్రహరీ ధ్వంసమైంది. ఆలయానికి వెళ్లే మార్గంలో గండశిలపై ఉన్న కోనేరు కాలాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ నీటితో నిండి ఉంటుంది. ఇదిలా ఉంటే గుప్తనిధుల కోసం ఇక్కడ అన్వేషణ సాగుతోంది. గతంలో అనేక మంది రహస్యంగా తవ్వకాలు జరిపినట్టు స్థానికులు చెబుతారు. అయితే ఇటీవల ఆలయానికి సందర్శకులు వస్తుండటం, జనసంచారం పెరుగుతుండటంతో కొంతమేరకు తగ్గుముఖం పట్టినట్టు స్పష్టమవుతోంది.

**సంరక్షిస్తున్న స్థానికులు**

కొత్తూరు గ్రామస్థుల ఆరాధ్య దైవమైన లక్ష్మీనర్సింహస్వామి తమను ప్రకృతి విపత్తులు, వైపరీత్యాల నుంచి కాపాడుతున్నాడని నమ్ముతున్నారు. దేవునిగుట్టపై సాక్షాత్తు నర్సింహస్వామియే కొలువున్నాడనే విశ్వాసంతో వారు 2012లో దేవుని విగ్రహాన్ని ప్రతిష్టించుకొని ఏటా హోలీ సమయంలో వేడుకలు జరుపుతూ లక్ష్మీనర్సింహస్వామికి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చి దేవున్ని దర్శించుకుంటారు. ఈక్రమంలో భక్తులు వింత ఆచారాన్ని పాటిస్తున్నారు. వర్షాలు కురవాలని, అంటువ్యాధులు దూరం కావాలని వేడుకుంటూ వరదపాశం వేడుక నిర్వహిస్తున్నారు. బెల్లం, బియ్యం, పాలతో వండిన పరమాన్నాన్ని ఆలయం ఎదుట బండరాయిపై పోసి నాకుతారు. ఇలా ఇన్నేళ్లుగా కొత్తూరువాసులు ఈ పురాతన కట్టడాన్ని సంరక్షిస్తున్నారు. గుడి వద్దకు వెళ్లాలంటే కాలినడకన దట్టమైన తుప్పలు, చెట్లను దాటాలి. ప్రతీ ఏటా ఉత్సవాల సమయంలో అప్పటికప్పుడు ముళ్లపొదలు, తుప్పలను కొంతమేరకు తొలగించి తాత్కాలిక దారిని ఏర్పాటు చేసుకుంటారు.

**రూ.10లక్షలతో మెట్లు, బేంచీలు..**

ఆలయ పునరుద్ధరణ కోసం రెండేళ్ల క్రితం అప్పటి కలెక్టర్ కృష్ణఆదిత్య రూ.1.80కోట్లను కేటాయించారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్టు, తెలంగాణ పురావస్తు శాఖ సంయుక్త పర్యవేక్షణలో పనులు చేయాలని నిర్ణయించారు. అయితే ఆ ప్రయత్నం టెండర్ల దశలోనే నిలిచిపోయింది. తాజాగా జిల్లా అటవీశాఖ అడుగు ముందుకు వేసింది. బొగత, లక్నవరం, తరహాలో దేవునిగుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సంకల్పించింది. దారి, సదుపాయాల కల్పనకోసం రూ.10లక్షల వ్యయంతో పనులు మొదలుపెట్టారు. 2కిలోమీటర్ల మేర మెట్ల మార్గాన్ని నిర్మిస్తున్నారు. స్థానికంగా లభించే రాళ్లతోనే మెట్లను కడుతున్నారు. గుట్టపై పగోడాలు, సందర్శకులు సేదతీరేందుకు బెంచీలను ఏర్పాటు చేయనున్నట్టు ములుగు ఫారెస్టు రేంజ్ అధికారి శంకర్ తెలిపారు. వారాంతాల్లో ట్రెక్కింగ్, క్యాంప్ ఫైర్, తదితర సదుపాయాలు కూడా కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. దేవునిగుట్ట విశేషాలను పర్యాటకులకు తెలిపేందుకు గైడ్‌ను నియమిస్తామని తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత నిర్ణీత టికెట్ ధరతో సందర్శనకు అనుమతించనున్నట్టు పేర్కొన్నారు.

## ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా..

-మొదటి పేజి తరువాయి

పంపిణీ చేస్తున్నాయి. కానీ సరైన అవగాహన లేకపోవడం, పేదరికం కారణంగా చాలా మంది పోషకాహార లోపంతో పలు రుగ్మతల బారిన పడుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రతీ ఏటా సెప్టెంబరు మాసంలో సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాల ను చేపడుతున్నారు. మంచి ఆహారం తీసుకోవాల్సిన అవసరత, ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1 నుంచి 30 వరకు వివిధ శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వా ములను చేస్తూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషణ మాసం (పోషణ అభియాన్) పేరుతో ప్రత్యేక అవగా హన, చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తోంది. జిల్లాలో ని స్టేషన్‌ఘన్‌పూర్, కొడకండ్ల, జనగామ మూడు ప్రాజెక్టుల పరిధిలోని 12 మండలాల పరి?ధిలో మొత్తం 695 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా.. ఈ కేంద్రాల్లో 03 – 6 ఏళ్ల లోపు ప్రీ స్కూల్ పిల్లలు 9,559 మంది, 07 –03 ఏళ్ల లోపు చిన్నారులు 13,991 మంది ఉన్నారు. అలాగే 2,554 మంది బాలింతలు, 2,712 మంది గర్భిణులున్నారు.

**పిల్లల ఎదుగుదలపై పర్యవేక్షణ... మాతా, శిశు సంరక్షణ..**

నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు. వారు సరైన రీతిలో ఎదిగేందుకు ఎప్పటికపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలబాలికల ఎదుగుదలను పర్యవేక్షి స్తున్నాయి. వారికి పౌష్టికాహారం అందించడంతో పాటు వివిధ సందర్భాల్లో పోషకాహార లోపాన్ని అధిగమిం చేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల అంగన్‌వాడీల ద్వారా గ్రోత్ మేళా నిర్వహించారు. పోషకాహార లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి.. వారి ఎదుగుదలకు పౌష్టికాహారా న్ని అందించాల్సిన తీరును వారి తల్లులకు వివరిస్తున్నారు. మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య సంరక్ష ణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు అడుగులు వేస్తోంది. పిల్లల సంరక్షణతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం దిశగా కార్యక్రమాలను చేపడుతున్నారు. చిన్నారుల్లో శారీరక ఎదుగుదలలో లోపాలను నివారిం చేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు వివిధ రకాల సేవలందిస్తోంది. గర్భిణులు, బాలింతల్లో పోషణస్థాయిని మెరగుపరచడమే కాకుం డా తల్లితో పాటు బిడ్డకు పోషకాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాయి. అయినా ఇంట్లో తీసుకునే ఆహారం విషయంలో అవగాహన కొరవడుతోంది. ఇలాంటి పరిస్థితులకు స్వస్తి పలికేందుకు పోషణమా సం నిర్వహించి ఐసీడీఎస్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.

**అవగాహన కార్యక్రమాలు..**

ప్రజల్లో పోషకాహారం, ఆరోగ్యరక్షణ, పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు మహిళా శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించింది. ఐసీడీఎస్, స్వచ్ఛంద సంస్థలు, విద్యాలయాలు, ఆరోగ్యశాఖ, వివిధ శాఖల భాగస్వా మ్యంతో ఈనెల 30 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మొదటి వారంలో ప్రజలు, మహిళలతో మమేకమై సమావే శాలు నిర్వహించి పిల్లలకు అందించే పౌష్టికాహారంపై వివరించి అవగాహన కల్పిస్తారు. రెండో వారంలో పిల్లలకు కథలను వినిపించి మాట్లాడించి చదివించ డం, ఆటపాటలతో విద్యనందించడం, రక్తహీనత గల పిల్లలు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలను గుర్తించి వైద్య శిబిరాలను నిర్వహిస్తారు. మూడోవారం లో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లల బరువు, ఎత్తు కొలవడం, తక్కువ బరువు, పోషణలోపంతో బాధపడే చిన్నారులకు బాలామృతం, ప్లస్ అందజేస్తారు. పోషకా హారం, ఆరోగ్యంపై వైద్య విద్యాలయాల్లో సెమినార్లు నిర్వహిస్తారు. చివరి వారంలో తక్కువ బరువు ఉన్న పిల్లల వివరాలను పోషణ ట్రాకర్ అప్లికేషన్‌లో నమో దు చేసి ఎదుగుదలకు తీసుకోవాల్సిన, ఇంట్లో తయా రు చేసుకోవాల్సిన పోషకాహారంపై తల్లులు లేదా సంరక్షకులకు వివరిస్తూ అవగాహన కల్పిస్తారు. పర్యావరణ పరిరక్షణ కోసం తల్లి పేరుతో పూలు, పండ్లు, ఔషధ మొక్కలు నాటించడం, తల్లిదండ్రులు, మహిళా సంఘాలచే సమావేశాలు నిర్వహించడంతో పాటు ఈ పోషణమాసంలో ఇంకా పారిశుధ్య కార్యక్రమాలు, కిచెన్ గార్డెన్స్, పిల్లలకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, వ్యాయామ, యోగా శిబిరాలు, ఆహార పంటలు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**పోషకాహార లోపాలను అధిగమించేందుకు చర్యలు**

**– జెట్టి జయంతి, జిల్లా మహిళా శిశుసంక్షేమాధికారి, జనగామ**

పిల్లల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేం దుకు వివిధ దశల్లో చర్యలు తీసుకుంటున్నాం. పోషణ లోపాల పిల్లల వివరాలను ఎప్పటికపుడు నమోదు చేసుకుంటున్నాం. ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ నెల రోజుల పాటు కార్యక్రమాలు చేపడుతున్నాం. గర్భిణులు, బాలింతల్లో పౌష్టికాహార లోపం ప్రభావం పిల్లలపై పడుతోంది. వీరికి కావాల్సిన పౌష్టికా హారం ఎప్పుడు, ఏ మోతాదులో తీసుకోవాలో ప్రధానంగా తెలియజేస్తున్నాం. తల్లిదండ్రులు పోషకాహారం, ఆరోగ్య రక్షణ జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి.

## 42వ డివిజన్ లో బిజెపి సభ్యత్వ నమోదు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**
భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు విశేష్ సంపర్క్ అభియాన్ లో భాగంగా గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42 డివిజన్ రంగశాయిపేటలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్, బక్కి రంజిత్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్య అతిథిగా హాజరై పలువురు ప్రముఖులతో సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో శేర్ల అనిల్ కుమార్, కర్ని రవీందర్, సిద్ధం నరేష్, బూత్ అధ్యక్షులు చాపల నాగరాజు, ఆరె కార్తీక్, దుబ్యాల అశోక్, దూడ పరమేష్, బోయిని రాజు, దారబోయిన అనిల్, ఇమ్మడిశెట్టి కిషన్, రాధా కిష్ణ, గోపి, సురేష్, శివ, మహిళా నాయకురాలు కత్తి సోని, రమాదేవి, వాణి, పార్వతి, సంధ్య మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-చంటయ్యపల్లి ,వంగర గ్రామాల్లో వైద్య శిబిరాలు**



**భీమదేవరపల్లి సెప్టెంబర్19,(ప్రజా జ్యోతి) :**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అహ్మద్ ,చంటయ్యపల్లి సబ్ సెంటర్ వైద్య అధికారిని డాక్టర్ మౌనిక అన్నారు. గురువారం చంటయ్యపల్లి , వంగర గ్రామపంచాయతీ లలో ప్రభుత్వ వైద్య అధికారులు వైద్య శిబిరం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లు మాట్లాడుతు సీజనల్ వ్యాధుల పట్లు అపమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులతోని జ్వరాలు బారిన పడి ఎంతో మంది బాధపడుతున్న సమయంలో ఉచిత వైద్య శిబిరం పెట్టి బీపీ, షుగర్ కి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహమాన్ ,డాక్టర్ రుబీనా, హెల్త్ ఎద్యుకేటర్ అశోక్ రెడ్డి, , డాక్టర్ మౌనిక,ఏఎన్ఎం. 2 సత్యవేద, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్త లు స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పీఆర్టీయూ మండల శాఖ ఎన్నికలు





**నర్సంపేట/ప్రజాజ్యోతి :**
నర్సంపేట ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) నర్సంపేట మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. 2024-26 రెండు సంవత్సరాల వ్యవధి కాలపరిమితి కలిగిన ఈ కార్యవర్గానికి నూతన అధ్యక్షునిగా కోడం సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా శీలం మల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి, మహమ్మద్ అబ్దుల్ గఫర్, హాయ్ హాయ్ మాజీ జిల్లా అధ్యక్షులు శాన ఉమామహేశ్వర్, పంచాయతీరాజ్ మాసపత్రిక సంపాదక సభ్యులు వెంకటరామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వము సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, సెకండరీ స్థాయిలో సీసీఈ పరీక్షా విధానాన్ని తొలగించి, పాత పరీక్షా విధానాన్ని ప్రవేశపెట్టాలని తీర్మానం చేశారు. వీటితో పాటుగా పెండింగ్లో ఉన్న డిఏలు వెంటనే మంజూరు చేయాలని, నూతన పీఆర్సీ ని 50 శాతం ఫిట్మెంట్తో వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్ బిల్లులన్నీ వెంటనే చెల్లించాలని, రిటైర్ అయిన ఉద్యోగులు వారి గ్రాట్యూటీ, కమ్యూనిటేషన్లో చెల్లింపులలో ఆలస్యం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారని రిటైర్ అయిన వారంలోపే అన్ని చెల్లింపులు ఉద్యోగులకు అందాలని తీర్మానించినట్లు తెలిపారు.

# ముల్కనూర్ సొసైటీని సందర్శించిన ఎస్బిఐ డీజీఎం

**భీమదేవరపల్లి- సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి :**
ముల్కనూర్ సహకార సొసైటీని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ రీజన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సందర్శించారు.గురువారం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వరంగల్ రీజన్, డిప్యూటి జనరల్ మేనేజర్, గన్ శ్యాం సోలంకి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, విష్ణువర్దన్ ములుకనూరు సహకార గ్రామీణ పరపతి ,మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ ను సందర్శించినారు. ఈ సందర్భములో సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘ కార్యకలాపాలను వారికి వివరించినారు, అలాగే మిత్తి పై ఉన్న సమస్యలు పరిష్కరించాలని అధ్యక్షులు వారిని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ములుకనూరు, బ్రాంచ్ మేనేజర్, నాగరాజు, సంఘ జనరల్ మేనేజర్ యం. రాం రెడ్డి , సంఘ ఉపాధ్యక్షులు కడారి ఆదాం తదితరులు పాల్గొన్నారు.



# సమ్మిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి:**
తుమ్మెటి సమ్మి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి . గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మటి సమ్మి రెడ్డి ఇటీవలే గుండెపోటుతో హఠాన్మరణం చెందడం జరిగింది. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి జమ్మికుంట లోని సమ్మిరెడ్డి నివాసానికి వెళ్లి సమ్మిరెడ్డి చిత్రపటానికి ఘన నివాళు లు అర్పించి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియపరచి వారి కుటుంబాన్ని ఓదార్చారు. ప్రవీణ్ రెడ్డి వెంట భీమదేవరపల్లి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,భీమదేవరపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేతిరి లక్ష్మ రెడ్డి, ముల్కనూర్ గ్రామ మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం, మల్లారం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీకట్ల రాజయ్య, హనుమకొండ జిల్లా ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రటరీ మాడుగుల చింటూ, సొల్లు బాబు, సొల్లు దశరథం, తీగల కొడల్ రావు, కనపర్తి ఎంపిటిసి రాకేష్, సజ్జు జమ్మికుంట యూత్ కాంగ్రెస్ నాయకులు,జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఆకస్మిక తనిఖీలు చేసిన కమీషనర్

**- అటెండెన్స్ రిజిస్టర్ ల పరిశీలన**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**
బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే గురువారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో గల ఛాంబర్ లలో క్షేత్ర స్థాయిలో పర్యటించి ఆయా విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకొని హాజరును పరిశీలించారు. ఆయా విభాగాల సిబ్బంది పనితీరు, వారు నిర్వహించే విధులను అడిగి తెలుసుకున్నారు. సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరైన రెగ్యులర్ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఒక రోజు వేతనం కోత విధించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విజయలక్ష్మి, సూపరిండెంట్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**-అమృత్ 2.0 పథకం ద్వారా త్రాగునీటి సరఫరా ట్యాంకు భూమి పూజ చేసిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ**
**-నర్సంపేట నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**
**-వైద్య కళాశాలకు పాకాల వైద్య కళాశాల గా నామకరణం చేయాలని కోరిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**
**-ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా లబ్ధిదారులకు నాలుగు కోట్ల రూపాయల చెక్కులు అందజేసిన మంత్రులు**
**-26 కోట్లతో నర్సింగ్ కళాశాల, 30 కోట్లతో పారామెడికల్ కళాశాలలకు ఆమోదం తెలిపిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**







**నర్సంపేట/ప్రజాజ్యోతి :**
నర్సంపేట పట్టణంలో జిల్లా వైద్యశాల, వైద్య కళాశాలల ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అమృత్ 2.0 పథకం ద్వారా 30.49 కోట్లతో మంచినీటి సరఫరా చేయడానికి ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేయడానికి ఇన్చార్జి మంత్రి రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అటవీ వనరుల శాఖ మంత్రి కొండా సురేఖ లు ముఖ్య అతిధులుగా విచ్చేసి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నర్సంపేట స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అధ్యక్షత ఉపన్యాసంలో భాగంగా నర్సంపేటకు నర్సింగ్ కళాశాల పారా మెడికల్ కళాశాల వైద్య కళాశాలకు పాకాల కళాశాలగా నామకరణం ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి డిమాండ్లతో ఉపన్యాసం కొనసాగించారు అనంతరం

**వైద్యా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.**
28 కోట్లతో నర్సింగ్ కళాశాల 30 కోట్లతో పారా మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడానికి మంజూరు ఇప్పిస్తానని ప్రస్తుతం ప్రారంభించిన వైద్యశాల, వైద్య కళాశాలలో పూర్తిస్థాయి పరికరాలతో పాటు ప్రొఫెసర్లను, అసోసియేట్ ప్రొఫెసర్లను ,అసిస్టెంట్ ప్రొఫెసర్లను ,అధ్యాపకులను ఇతర సిబ్బందిని నియమిస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు పేద ప్రజలకు వైద్యం చేసుకునే సౌకర్యాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సౌకర్యం కల్పించిందని అన్నారు. నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ఏర్పాటు చేస్తే గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా అదనంగా చెల్లించలేదని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 40 శాతం అదనంగా డబ్బు చెల్లిస్తుందని అన్నారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.**
అమృత్ 2.0 పథకం ద్వారా వచ్చిన 30.49 కోట్ల రూపాయలను ఖర్చు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి నర్సంపేట పట్టణ ప్రజలకు 365 రోజులు 24 గంటలు మంచినీటిని అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

**మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.**
పార్టీకి అండగా కార్యకర్తలు ఉన్నారని కార్యకర్తలకు అండగా మేము మాతో పాటు ప్రభుత్వం ఉంటుందని ఇది పేద ప్రజల ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద బడుగు బలహీన వర్గాల లబ్ధిదారులకు పథకాలు అందుతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ,పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు,మురళి నాయక్, మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కార్పొరేషన్ చైర్మన్లు ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, స్టేట్ గ్రంథాలయ చైర్మన్ రియాజ్ , సీడ్స్ చైర్మన్ అన్వేష్ రెడ్డి , కలెక్టర్ సత్య శారద, ప్రభుత్వ ఉన్నత అధికారులు , పోలీసు అధికారులు , వైద్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి గారి అక్రమ అరెస్టునుఖండిస్తున్నాం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్.

**నర్సంపేట/ప్రజాజ్యోతి :**
అక్రమంగా హౌస్ అరెస్ట్ అయిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు నర్సంపేట అభివృద్ధి ప్రదాత పెద్ద సుదర్శన్ రెడ్డి వారి సగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ నర్సంపేట నియోజకవర్గని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దిన వ్యక్తిని హౌస్ అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.వరంగల్ కి కేటాయించాల్సిన మెడికల్ కళాశాల మెడికల్ హాస్పిటల్ ను. ఆనాడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఒప్పించి. మెప్పించి..ఏ విధంగానైనా నర్సంపేట నియోజకవర్గానికి మంజూరు చెయ్యాలని పట్టుబట్టి పూర్తిస్థాయి అనుమతులతో కూడిన మెడికల్ హాస్పిటల్ కళాశాలను మంజూరు చేయించిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి అని అన్నారు.ఆనాడు ఆ ప్రస్థానంలో వేరే ఏ నాయకుడు ఉన్న,నర్సంపేట నియోజకవర్గనికి మెడికల్ కళాశాల,మెడికల్ హాస్పిటల్ రాకపోయేదని , అది ఒక కలగానే మిగిలిపోయేదని తెలియజేసినారు.సొమ్మొకడిది అయితే సోకొకడిది అన్న విధంగా నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుల తీరు ఉన్నది అని విమర్శించారు.పెద్ది సుదర్శన్ రెడ్డి ని కలిసిన వారిలో 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం,6వ



వార్డు కౌన్సిలర్ రామ సహాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి ,8వ వార్డు కౌన్సిలర్ గద్దె రజిత చంద్రమౌళి,10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్,11వ వార్డు కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్, 13వ వార్డు కౌన్సిలర్ రుద్ర ఓం ప్రకాష్ మల్లేశ్వరి, 23వ వార్డు కౌన్సిలర్ బాణాలు ఇందిరా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన కేకే బ్రదర్స్



**మరిపెడ సెప్టెంబర్19,(ప్రజా జ్యోతి) :**
నిరుపేద కుటుంబానికి చెందిన ముస్లిం అమ్మాయిల వివాహానికి మరిపెడ పట్టణంలోని హౌజింగ్ బోర్డు లో ఉన్న మస్జిద్- యే-రహమానియా లో 50 వేలు విలువ చేసే పెండ్లి సామగ్రి ని కేకే ఇన్ఫ్రా, రియల్ ఎస్టేట్ అండ్ కెన్స్ట్రక్షన్ ఖలీల్,ఖాదర్ బ్రదర్స్, వసీం,మరియు ఫ్రూట్ అప్సర్ లు అందజేశారు.ఖమ్మం జిల్లా దమ్మాయి గూడెం గ్రామానికి చెందిన మహబుబ్బి, సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన నాసియా,లు నిరుపేద కుటుంబానికి చెందిన వారు. రెండు కుటుంబాలకు చెందిన ముస్లిం అమ్మాయిల వివాహం ఉన్నందున ఆ విషయాన్ని తెలుసుకున్న వారు రూ 50 వేలు విలువ చేసే ఇంటి స్టీల్ సామాగ్రి,ఫర్నిచర్, బీరువా,కులర్,డ్రెస్సింగ్ టేబుల్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,సర్వర్, యాకుబ్ పాషా,లతీఫ్ ,జహింగిర్ సాబ్,మౌజన్ సత్తార్,ఖాజా, ఆవేజ్ ,అఫ్రోజ్, సాలిక్,ఇద్దయ్య,ఫైర్ పాషా,రేగ్సిన్ మహబూబ్, గౌస్,తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి కనుబడుటలేదు.

**- సీఐ గుజ్జేటి వేణు.**



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 ( ప్రజాజ్యోతి ) :**
వ్యక్తి కనుబడుట లేదని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ గుజ్జేటి వేణు తెలిపారు. పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన భూశెట్టి రమేష్ సెప్టెంబర్ 18 వ రోజు ఉదయం నుండి కనిపించడం లేదని చుట్టు ప్రక్కల వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో వారి కుటుంబ సభ్యులు గురువారం ఫిర్యాదు చేశారని సీఐ తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, ఎవరికైనా ఆచూకీ తెలిస్తే ఈ క్రింది నుంబర్లకు 9912085209, 9676209195 కు ఫోన్ చేసి సంప్రదించగలరని అన్నారు.

# మండల స్థాయి పాఠశాలల క్రీడా ఎంపికలు.



స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 ( ప్రజాజ్యోతి ) :

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, టి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్, మోడల్ స్కూల్, కేజీబీవీ, ముస్లిం మైనారిటీ స్కూల్, ఆశ్రమ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి 68 వ ఎస్జీఎఫ్ క్రీడలు ఈనెల 25 మరియు 26వ తేదీన నిర్వహించబడును. మండల స్థాయిలో కబడ్డీ, ఖో - ఖో మరియు వాలీబాల్ ఎంపికలు జరుగును. 68 వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడలు కేవలం ఎంపికలు మాత్రమే. ప్రతి పాఠశాల నుండి ప్రతి క్రీడకు ఐదుగురికి మాత్రమే అవకాశం ఇవ్వడం జరుగుతుంది. మండల స్థాయి 14 సంవత్సరాలు 17 సంవత్సరాల బాలబాలికల ఎంపికలు నిర్వహించబడును. మండల స్థాయి క్రీడలు ఈనెల 25 మరియు 26 తేదీన నిర్వహించ బడును. ఈ మండల స్థాయి క్రీడలు జడ్పీహెచ్ఎస్ శివునిపల్లి పాఠశాల ఆవరణంలో నిర్వహించబడును. ఈ నెల 25న బాలుర 14 సంవత్సరాలు,17 సంవత్సరాల విభాగంలో క్రీడల ఎంపికలు నిర్వహించబడును. బాలికలకు ఈ నెల 26వ తేదీన 14 సంవత్సరాలు, 17 సంవత్సరాల విభాగంలో క్రీడల ఎంపికలు నిర్వహించబడునని తెలిపారు. కావున వివిధ పాఠశాలల వ్యాయామ దర్శకులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అదే విధంగా వివిధ పాఠశాలల క్రీడా ఇన్చార్జిలు ఈ విషయాన్ని గమనించి మీ యొక్క పాఠశాల విద్యార్థుల తో హాజరై మండల స్థాయి క్రీడా ఎంపికలను దిగ్విజయం చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ జి .కొమురయ్య గణపురం స్టేషన్, కుసుమ రమేష్, పీజీహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ శివుని పల్లి , సంపత్ పిజిహెచ్ఎం గణపురం స్టేషన్ , మండల క్రీడా కన్వీనర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ రవి ఎస్ ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్, శివునిపల్లి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఎస్ ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు ప్రమోద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్, సుధాకర్ , చందర్, మంజుల, అశోక్ లు హాజరయ్యారు. క్రీడలకు సంబంధించి పూర్తి వివరాలకు క్రీడా ఆర్గనైజర్ కొండా రవి 6300 8610 35, వంచ చంద్రశేఖర్ రెడ్డి 7799552233, గిరెడ్డి ప్రమోద్ రెడ్డి9502953937 లను సంప్రదించగలరని తెలిపారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన టిడిపి

మరిపెడ సెప్టెంబర్19,(ప్రజా జ్యోతి):

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం సీతారాం తండా లో వరద బాధితులకు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య టిడిపి ఆధ్వర్యంలో 56కుటుంబాలకు నిత్యవసరసరుకులను గురువారంఅందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భారీ వరద చేరి ఇండ్లలోకి వచ్చి ఇళ్లలో ఉన్నటువంటి ఉప్పులు పప్పులు నూనె బియ్యం చక్కర నిత్యోధుల సరుకులు మొత్తం వరదలు కొట్టుకుపోయి తినడానికి తిండి లేక కొంతమందికి ఉండడానికి ఇల్లు లేక మరికొంతమంది కట్టుకోవడానికి బట్టలు లేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని మా దృష్టికి వచ్చిందని దీంతో తెలుగుదేశం పార్టీ స్పందించి ఆపదలో ఉన్న సీతారాం తండాప్రజలనుఆదుకోవాలని ఉద్దేశంతో నిత్యాస అవసరాలు అందించి వారికి మా వంతు సేవ చేయాలని ఉద్దేశంతో 56 కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలోబండి పుల్లయ్య మాజీ ఎమ్మెల్యేతెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,తాతా మాధవి లత టిడిపి రాష్ట్ర నాయకురాలు,మహమ్మద్ ఇమామ్ రాష్ట్ర నాయకులు, చందా మధు, ధర్మరాజుల శంకర్, జయ తదితరులు ఉన్నారు.

# అమృత్ 2.0 పథకం ద్వారా 30.49 ఇలా కోట్ల రూపాయలు



-మంచినీటి పథకం ప్రారంభించిన జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



నర్సంపేట/ప్రజాజ్యోతి :

నర్సంపేట మున్సిపాలిటీలోని ప్రజలకు 365 రోజులు 24 గంటలు మంచినీరు అందిస్తాం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎంపీ బలరాం నాయక్ నర్సంపేట పట్టణంలోని మహిళా జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అమృత్ 2.0 పథకం ద్వారా 30.49 కోట్ల తో నర్సంపేట పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఆరు లక్షల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకును నిర్మించేందుకు భూమి పూజ కార్యక్రమాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి రెవిన్యూ గృహ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ లో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరితగదిన ట్యాంక్ నిర్మాణంతో పాటు పైపులైన్లు పైపులైన్లు లిఫ్ట్ చేసి నర్సంపేట పట్టణ ప్రజలకు త్రాగునీరు అందిస్తామని ఆ దిశగా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేసి నిర్మాణాలు కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్ ,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి ఎన్ నాగరాజ్ మురళి నాయక్ ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య కార్పొరేషన్ చైర్మన్లు రియాజ్, అన్వేష్ రెడ్డి, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి కలెక్టర్ సత్య శారద, అదరపు కలెక్టర్ ,డీఈలు ,కమిషనర్ ఈ జోన ,చైర్ పర్సన్ గుంటి రజిని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ,కౌన్సిలర్లు ఓర్సు అంజలి, ములకల వినోద, పెండెం లక్ష్మి, విజయకుమార్, భక్తిని రాజేందర్ ఏఈ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల పని వేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి.

-టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్.




స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 ( ప్రజాజ్యోతి ) :-

టిఎస్ యుటిఎఫ్-గురుకుల జేఏసీ దశల వారీ నిరసనలో భాగంగా గురువారం టిఎస్ ఎంఆర్ఇఐఎస్ ఘనపూర్ స్టేషన్ గురుకులంలో భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల సొసైటీల్లో ఒకే పనివేళలను నిర్ణయిస్తూ జిఓ నెం. 16 పాఠశాల విద్య తేది. 2.07.2024 న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి పేరుతో ఉత్తర్వులు ఇచ్చారు. ఈ టైంటేబుల్ శాస్త్రీయంగా లేదని, విద్యార్థులపై వత్తిడి పెంచేదిగా ఉన్నదని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని సర్వత్రా ఆందోళన వ్యక్తమౌతున్నది. పాఠశాలల ప్రాంగణంలో వసతి గృహాలు లేనందున నూతన పనివేళలు సిబ్బందికి కూడా కష్టంగా మారినవి. ఉదయం 8.00 నుండి 11.15 వరకు ఏకబిగిన తరగతిలో కూర్చోవటం, కేవలం పది నిముషాల వ్యవధిలో 600 మంది విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవటం, ఉదయం స్నానాదులకు కేవలం 15 నిమిషాలు మాత్రమే సమయం నిర్ణయించటం సమంజసం కాదని విద్యార్థులకు ఉదయం 7.00 లకు అల్పాహారం అందించి మధ్యాహ్నం 1.00 కు భోజనం పెట్టడంతో ఆకలికి ఆగలేకపోతున్నారని, సాయంత్రం 4.30 కు స్నాక్స్ ఇచ్చి, 6.30 కే భోజనం పెట్టడంతో సరిగా తినటం లేదని పడుకునేముందు ఆకలి అంటున్నారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నందున పనివేళలు విద్యార్థులకు అనుగుణంగా సవరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. 2016-17 విద్యాసంవత్సరంలో అత్యధికంగా 750 గురుకులాలను ఒకేసారి ప్రారంభించారు. అవన్నీ అద్దె భవనాల్లో అరకొర వసతులతో నిర్వహిస్తున్న భవనాల్లో అత్యధికం గురుకులాల నిర్వహణకు అనుకూలంగా లేవు. కొన్ని పాఠశాల్లో తరగతిగదులే వసతిగృహాలుగా ఉన్నాయి. స్టాఫ్ క్వార్టర్స్ లేవు. పాఠశాలలు ఊరికి దూరంగా, పట్టణాలకు శివారు ప్రాంతాల్లో ఉన్నాయి. స్థానికంగా వసతి లేనందున ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమీపంలోని పట్టణం, గ్రామంలో నివసిస్తూ రాకపోకలు సాగించాల్సి వస్తున్నది. ఉదయం 8.00 ల నుండి మ. 2.30 వరకు ఉపాధ్యాయులు అందరూ డ్యూటీలో ఉంటారని తెలిపారు. మ. 2.30 నుండి 4.30 వరకు 2/3 వంతు ఉపాధ్యాయులు, రా. 7.00 నుండి 9.00 వరకు 1/3 వంతు ఉపాధ్యాయులు ఉండాలి. రాత్రి 7.00 నుండి మరుసటి రోజు ఉదయం 8.00 వరకు ఒకరు/ ఇద్దరు టీచర్లు నైట్ డ్యూటీ చేయాలి. ఈ క్రమంలో ఉదయం 8.00 లకు స్కూలుకు వచ్చిన ఉపాధ్యాయులుకొందరు రాత్రి 9.00 వరకు ఉండాలి. నైట్ డ్యూటీ ఉన్న వారు మరుసటి రోజు మధ్యాహ్నం 2.30 వరకు ఉండాల్సి ఉంటుందని అన్నారు . ఖాళీ సమయంలో కనీసం విశ్రాంతి తీసుకునే అవకాశం కూడా పాఠశాలలో లేదు. నైట్ స్టడీ తర్వాత 9.00 లకు ఇంటికి వెళ్ళాలంటే స్వంత వాహనం ఉంటే తప్ప వెళ్ళలేని పరిస్థితి. మహిళలకైతే రక్షణ, భద్రతాపరమైన సమస్యలు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలని, ఉపాధ్యాయులు సంతోషంగా ఉంటేనే విద్యార్థులకు సమర్థవంతంగా బోధించగలరని ఆ మేరకు టైం టేబుల్ ను సవరించాలని కోరారు. ఒకవేళ టైం టేబుల్ సవరించే అవకాశం లేదని భావిస్తే బోధనేతర సిబ్బంది అయిన వార్డెన్, కేర్ టేకర్, ట్యూటర్ వంటి పోస్టులను మంజూరు చేసి ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలని కోరారు. అలాగే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, పెండింగ్ డి.ఏ లను విడుదల చేయాలని, పి.ఆర్.సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటిఎఫ్ మండల బాధ్యులు మొహమ్మద్ ఖాదర్ పాష, మైనార్టీ గురుకుల ఉపాధ్యాయులు నజ్మా బేగం, యన్. మాధవీలత, రమ, చంద్రకళ, గౌతమి, నాగ గీత, స్వర్ణలత, అబేదా బేగం, అరుణ, రమణి లక్ష్మీ, అజీరా బేగం, సబితా తదితరులు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి





**– తెలంగాణ రాష్ట్ర ఆటో– ట్రాలి డ్రైవర్స్ యూనియన్ వరంగల్ జిల్లా ప్రథమ మహాసభ**

**– సెప్టెంబర్ 22,23 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఆటో–ట్రాలి డ్రైవర్స్ యూనియన్ వరంగల్ జిల్లా ప్రథమ మహాసభ గురువారం నగరంలోని శివనగర్ సీపీఐ పార్టీ కార్యాలయం తమ్మేర భవన్ లో ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు గుండె బద్రి అద్యక్షతన జరిగిన ఈ మహాసభకు ముఖ్య అతిదులుగా సిపిఐ పార్టీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ భాషుమియా, ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రదాన కార్యదర్శి గన్నారపు రమేష్ హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ (ఈనెల) 22,23 తేదీల్లో జరుగు తెలంగాణ రాష్ట్ర ఆటో,క్యాబ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)రాష్ట్ర మూడవ మహాసభలు కొత్తగూడెంలో జరుగుతాయని, వరంగల్ జిల్లాలోని రవాణా రంగా కార్మికులైన ఆటో, ట్రాలీ డ్రైవర్ సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ రంగం ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం 1969 సంవత్సరంలో మొట్టమొదటిగా ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ స్థాపించడం జరిగిందని, గత55 సంవత్సరాల నేటి వరకు అనేక సంవత్సరాలుగా రవాణా రంగ కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. 2001 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త ఆటో ప్రైవేట్ మోటార్ రంగ ఫెడరేషన్ గా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో మోటార్ రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఏఐటీయూసీ కి ఉన్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం అన్ని సంఘాలను ఒక్కతాటిపై తీసుకొచ్చి పోరాటాలు చేస్తున్నారని, సుమారుగా 20 లక్షల మంది రవాణా రంగంలో పనిచేస్తున్నారని వీరందరూ కూడా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన కార్మికుల అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని, మహాలక్ష్మి పథకం ద్వారా మరణించిన ఆటో డ్రైవర్లకు ప్రతి కుటుంబానికి 10 లక్షల చెల్లించాలని కోరారు. ఆటో క్యాబ్ మీటర్ చార్జీలను వెంటనే పెంచాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. యాక్సిడెంట్ బీమాను 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపజేయాలని 2019 మోటర్ వాహన చట్టని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని,50 సంవత్సరాల నిండిన డ్రైవర్లకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులకు నెలకు 12 వేల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. గత 22 సంవత్సరాల నుండి పేద బడుగు బలహీన మైనార్టీ వర్గాల డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని కొంతమంది ఆటో డ్రైవర్లు జీవనోపాధి కోసం ఇతర జిల్లాలో రిజిస్టర్ అయిన ఆటోలను హైదరాబాద్ నగరంలో నడపడం వలన ఇక్కడ వేలాది మందికి ఇబ్బంది జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు కాలేదు అని దీనికి తోడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయకపోవడం బాధాకరం అన్నారు. ఆటోల ఇన్సూరెన్స్ ను ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు తోపాటు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. మహాసభలో నూతన కమిటీ 21 మందితో ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా గౌరవాధ్యక్షులుగా గన్నారపు రమేష్, సలహాదారులుగా కందిక చెన్న కేశవులు, జిల్లా అధ్యక్షులుగా ఎండి అక్బర్ పాషా, ఉపాధ్యక్షుడిగా జన్ను రాజు, దుండగుల అశోక్, వడ్యాల రంజిత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుండె బద్రి, సహాయ కార్యదర్శిగా నల్ల తీగల కుమార్, పరికిరాల రమేష్, కోశాధికారిగా కంకణాల రవి, కార్యవర్గ సభ్యులుగా ఎండి బుడన్ షాప్, బల్ల సందీప్, ఎస్.కె అబ్దుల్ రషీద్, రత్నాకర్, కమిటి సభ్యులుగా మాతంగి సురేష్, దాసరి రాములు, నందిపాటి వీరబ్రహ్మం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, జిల్లా సహాయ కార్యదర్శులు దామెర కృష్ణ, తాళ్లపల్లి జాన్ పాల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్, ఎండి కాసిం, ఆటో డ్రైవర్స్ చిరంజీవి, కుమార్, కర్ణాకర్, ఇసాక్, రాజు, రంజిత్, మల్లేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం వరంగల్ జిల్లా ఇంఛార్జ్ గా చందా గోపి నియామకం

**కేసముద్రం, సెప్టెంబర్19 (ప్రజాజ్యోతి):**



మున్నూరుకాపు సంఘం వరంగల్ జిల్లా ఇంఛార్జ్ గా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి చందా గోపిని నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం రావు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం హైదరాబాదులో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో గురువారం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యవర్గంలో ఉన్న సభ్యులను 33 జిల్లాలకు బాధ్యులుగా నియమించారు. ఈ క్రమంలో వరంగల్ ఇంఛార్జ్ గా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన చందా గోపి నియామకం అయ్యారు. ఈ మేరకు మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు విఠల్, మీసాల చంద్రయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరి శంకర్ ఉత్తర్వు కాపీని గోపికి అందజేశారు. నూతన ఇంఛార్జ్ గా నియామకమైన చందా గోపి మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్రలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా వరంగల్ జిల్లా ఇంఛార్జ్ గా బాధ్యతలు చేపట్టిన చందా గోపిని మున్నూరుకాపు నాయకులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామ సమస్యలు పట్టని కార్యదర్శులు.



**వెంకటాపురం సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం గురువారం ఆలుబాక గ్రామపంచాయతీ పరిధిలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి.రాంబాబు మాట్లాడుతూ..గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అయినా గ్రామాలలో అనేక సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే సామెత లాగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలలో భారీ వర్షాలతో మురికి కాలువలు,మురుగునీరు వీధుల్లో రోడ్లపై పారుతున్నాయని,ఉన్న మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది రాత్రి వేళల్లో ఇళ్లల్లోకి చొరబడుతున్నాయని అన్నారు.దేశాన్ని గడగడలాడించిన కరోనా లాంటి మహమ్మారి మళ్లీ ప్రబలకుండా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తున్న ఇక్కడ అధికారులు మాత్రం పట్టి పట్టనట్లు వ్యవహ రిస్తున్నారని మండిపడ్డారు.గ్రామాలలో దోమలు విపరీతంగా దాపరించడం వల్ల సాయంత్రం అయితే ఇంటి బయట నిలబడే పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో మురికి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లితే విష వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చుని అన్నారు. గ్రామపంచాయతీలలో కొందరు కార్యదర్శిలు గ్రామాలకు వచ్చామా వెళ్ళామా అన్నట్లుగా ఎవరిస్తున్నారని వాపోయారు.వెంకటాపురం మండల ప్రజా పరిషత్ అధికారి మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో పర్యటించకపోవడం వల్ల ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు.అలాగే గ్రామపంచాయతీ పరిధిలో ఆదాయాన్నిచ్చే వివిధ రకాల యాలం పాటలు ఏర్పాటు చేయకపోవడంవల్ల ఆ గ్రామపంచాయతీలకు వచ్చే ఆదాయం తగ్గిపోయి గ్రామపంచాయతీ పరిధిలో నిధులు లేకుండా ఉన్నాయని అన్నారు.నిధులు లేక మురికి గుంటల్లో బ్లీచింగ్ చల్లని, వీధిలైట్లు పెట్టని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పనకు చొరవ చూపాలని డిమాండ్చేశారు.ఈకార్యక్రమంలోసూరిబాబు, ప్రశాంత్,రాజు,మహేష్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ సభ్యత్వాలు మొదలు.

**వెంకటాపురం సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. సభ్యత్వాల నమోదు మండల కన్వీనర్ రామెల్ల.రాజశేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ సంస్థ గత సభ్యత్వ నమోదు చేయడం ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగారామెల్ల.రాజశేఖర్మాట్లాడుతూ..ప్రపంచంలో నే అతిపెద్దదైన రాజకీయ పార్టీ బిజెపి అని ప్రపంచంలోనే సభ్యత్వంలో నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు.ఇదివరకు ఉన్న సభ్యత్వాల కంటే ఎక్కువ చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చిట్టే. ఈశ్వరరావు,మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి.విజయ్ కుమార్,యువమోర్చా శ్రీ కిషన్,మండల నాయకులు నవీను తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాయనే కావాలి..పెద్దాయనే రావాలి

-యువతకు ఆయనే ప్రేరణ..రైతులకు ఆయనే స్ఫూర్తి
-గ్రామాభివృద్ధిలో ఆయన సేవలు కీలకం
-ముల్కలపల్లి గ్రామస్తుల మనోగతం

మొగుళ్లపల్లి సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):



పెద్దాయనే కావాలి..పెద్దాయనే రావాలి..యువతకు ఆయనే ప్రేరణ..రైతులకు ఆయనే స్ఫూర్తి.. గ్రామాభివృద్ధిలో ఆయన సేవలు ఎంతో కీలకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామ ప్రజలు వారి మనోగతాన్ని వెల్లడించారు. సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు, ముల్కలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి ముల్కలపల్లి గ్రామాభివృద్ధి కోసం, గ్రామ ప్రజల కోసం ఆయన చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడుతున్నారు. గ్రామంలో పచ్చదనం పరిడవిల్లేలా రోడ్లకిరువైపులా చెట్లను నాటించడం, రైతుల సౌకర్యార్థం రైతు వేదిక భవనాన్ని నిర్మించడం, అన్ని హంగులతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఏర్పాటు చేయడం, గ్రామంలోని ప్రతి వాడకు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం, సెగ్రిగేషన్ షెడ్డు, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలను నిర్మించడంలాంటి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం, వీధిలైట్లను ఏర్పాటు చేసి గ్రామంలో కాంతులు విరజిమ్మేలా కృషి చేస్తూ..గ్రామంలోని ప్రజలకు ఎవరికి ఏ ఆపదొచ్చినా నేనున్నానంటూ అపన్న హస్తం అందించి..ఆర్థిక సహాయాలు అందించే..గొప్ప మనసున్న మహారాజు చదువు అన్నారెడ్డి అని, నిస్వార్థ సేవకుడు..ముల్కలపల్లి గ్రామాభివృద్ధి ప్రదాత ముల్కలపల్లి గ్రామ పెద్దాయనగా పేరుగాంచిన చదువు అన్నారెడ్డినే కావాలి..చదువు అన్నారెడ్డినే రావాలి అంటూ ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

## అమ్మ కోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి- డాక్టర్ నవత



మొగుళ్లపల్లి సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి:


రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీల కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అమ్మ కోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ నవత సూచించారు. అమ్మ కోసం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె గర్భిణీ స్త్రీలతో పాటు ఓపి పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి మెడిసిన్స్ అందజేశారు. అనంతరం ఆమె గర్భిణీ స్త్రీలనుద్దేశించి మాట్లాడారు. స్త్రీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి గురువారం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మెడిసిన్స్ అందజేయడం జరుగుతుందన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు చేసి మెడిసిన్స్ అందజేయడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.

# న్యాయమా...అన్యాయమా...

-అవినీతి అధికారి చేసిన తప్పులకు అమాయకులు బలి....?

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి) :

మహబూబాబాద్ జిల్లాలో జర్నలిస్ట్ లకు ఇచ్చే అక్రిడిటేషన్ కమిటీ 2022-2024 కాలానికి ఒక అవినీతి అధికారి కొంతమంది అక్రమార్కులతో కలిసి చేసిన తప్పులకు అమాయక జర్నలిస్ట్ లు బలి అయ్యారు ఇంకా అవుతున్నారు. జిఓ నం 239 ప్రకారం ప్రతి 3 నెలలకు అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించాలని అదే విషయాన్ని గ్రీవెన్స్ లో కలెక్టర్ దృష్టికి పలుమార్లు లిఖిత పూర్వకంగా అడిగిన పిదప ఒక జర్నలిస్ట్ కమిటీపై కోర్టుకు వెళ్ళాడని కమిటీ సమావేశం నిర్వహించడం కుదరదని అప్పటి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి రాత పూర్వకంగా ఇవ్వడం జరిగింది.అనంతరం తదుపరి కమిటీ సమావేశంలో తప్పక పరిశీలించి ఇస్తామని రాత పూర్వకంగా తెలియజేశారు.ఇది జరిగి 7-8 నెలలు కావొస్తున్నా జిల్లా ప్రధాన కోర్టు నుండి పి.ఎల్.సీ ఎస్ఆర్.నం 237/2024 ప్రకారం జంగిలి మధు తో పాటు 12 మంది అభ్యర్థనలు పరిశీలించి జూలై 08 వరకు ఇస్తామని అప్పటి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారితో పాటు స్పెషల్ కమిషనర్ ప్రధాన న్యాయమూర్తి ముందు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చినప్పటికీ స్పందించని కలెక్టర్ నామమాత్రంగా కమిటీని 3 సార్లు సమావేశానికి హాజరు కావాలని క్రింది లేఖల ద్వారా ఆదేశించిన





1)లేఖ నం 17/ఎ1/2022-24, తేదీ .07-02-2024

2)లేఖ నం 17/ఎ1/2022-24, తేదీ .1-08-2024

3)లేఖ నం 17/ఎ1/2022-24, తేదీ .13-08-2024 న

కమిటీ సభ్యులు కమిటీ సమావేశానికి 3 సార్లు గైర్హాజరైన కమిటీ చైర్మన్ గా ఉన్న జిల్లా కలెక్టర్ వారిపై చర్యలు తీసుకోవడం అటుంచి కమిటీ సభ్యులపై పైస్థాయి యూనియన్ నాయకులకు కనీస సమాచారం అందించలేదని తెలుస్తుంది. దీని మూలంగా నిజమైన వర్కింగ్ జర్నలిస్ట్ లకు అందే సంక్షేమ ఫలాలను గద్దల్ల వచ్చి వేరే వారు తన్నుకొని పోతున్నారని జర్నలిస్ట్ లు వాపోతున్నారు. కనీస విద్యార్హత, వార్తలపై అవగాహన లేనివారు జర్నలిస్ట్ ముసుగులో తమ తమ వ్యాపారాలు చేస్తున్నారు. అలాంటి వారినుండి కొంత ఆశించి వారికి జర్నలిస్ట్ లకు ఇచ్చే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేశారు కమిటీ సభ్యులు. ఇదంతా ఒకఎత్తయితే అసలు జర్నలిస్ట్ గా పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు కొంతమందికి మాత్రం తీవ్ర అన్యాయం జరుగుతుంది.ఇలాంటి వారు కమిటీలలో సభ్యులుగా ఉన్నంతకాలం అసలైన జర్నలిస్ట్ లకు న్యాయం జరగడం దేవుడెరుగు కానీ అన్యాయం మాత్రం రాజ్యమేలుతుంది అంటున్నారు సామాన్య ప్రజల నుండి ప్రజాప్రతినిధులు సైతం. ఇక ఇదంతా ఒకెత్తైతే ఒక జర్నలిస్ట్ అనేవాడు ఏ పార్టీకి సంబంధం లేకుండా తటస్థంగా ఉండాలి కానీ మహబూబాబాద్ జిల్లాలో మాత్రం కొంతమంది ఇటు జర్నలిస్ట్ లమంటూ మరోవైపు పార్టీ తరపున పార్టీ పెద్దమనుషుల్లా తిరుగుతూ ఎవరు జర్నలిస్టో ఎవరు పార్టీకి చెందిన వారో తెలియకుండా తయారయ్యింది. ఇకనైనా ఇలాంటి వాటికి స్వస్తి పలికే వారిని కమిటీ సభ్యులుగా ప్రతిపాదించాలని కమిటీ అధ్యక్షత వహించే చైర్మన్ కూడా కార్డుల మంజూరు విషయంలో పునః పరిశీలన అనంతరం మాత్రమే కార్డులు మంజూరు చేయాలని నిజమైన వర్కింగ్ జర్నలిస్ట్ లు కోరుతున్నారు...

# కాంగ్రెస్ నేతలు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని కిడ్నాప్ చేసారు

-మా దగ్గర ఆధారాలు ఉన్నాయి
-దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రండి
-జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి సవాల్

దేవరుప్పుల సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి):-



దేవరుప్పులలో బీఆర్ఎస్ నేతలు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు ఓ వ్యక్తిని కిడ్నాప్ చేశారని, ఎమ్మెల్యే పీఏ విజేందర్ రెడ్డి ఇదంతా నడిపిస్తున్నారని ఆరోపించారు. కిడ్నాప్‌కు సంబంధించిన ఆధారాలను మీడియాకు చూపించారు. గత పదేళ్ల పాలనలో ఇలా ఎప్పుడూ జరగలేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు ప్రెస్ మీట్ పెట్టడం రాష్ట్రంలో ఇదే తొలి సారి అని జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి ఎద్దేవ చేశారు. ప్రభుత్వ సొమ్ము తీసుకొని బిఆర్ఎస్ నాయకులపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. అసలు పాలకుర్తిలో ఎమ్మెల్యే ఉందా లేదా అని ప్రశ్నించారు. అసలు ఎమ్మెల్యే యశశ్విని రెడ్డా.. లేక ఝాన్సీ రెడ్డా అర్థం అవట్లేదు అని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి బిఆర్ఎస్ నాయకులపై ఇప్పటికి 10 కేసులు పెట్టారు. బహిరంగ చర్చకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధం కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలి అని సవాల్ విసిరారు. వ్యక్తిగత సహకుడు ప్రెస్ మీట్ పెట్టడం ఎందుకు కాంగ్రెస్ పార్టీలో నాయకులు లేరా, కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద నమ్మకం లేదా అని అన్నారు. వాళ్లకు చాతకాక బిఆర్ఎస్ నాయకులను, మాజీ సర్పంచులను బెదిరిస్తూ.. కాంగ్రెస్ పార్టీ లోకి రావాలని లేకుంటే బిల్లులు రావని బెదిరింపులకు గురిచేస్తున్నారు అని ఆరోపించారు.ఎమ్మెల్యే ఇప్పటికి సొంత నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు అని అన్నారు. పాలకుర్తి లో ఒక్క ఓటుకు ముగ్గురు ఎమ్మెల్యేల పాలన కొనసాగుతుంది అని విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకులు బస్వ మల్లేశం, ప్రధాన కార్యదర్శి చింత రవి, బీఆర్ఎస్ మండలపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దారవత్ రాంసింగ్ నాయక్ ,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బస్వ వెంకన్న, కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్, సీనియర్ నాయకులు కోతి ప్రవీణ్, కొత్త జెలేంద్రర్, మల్లారెడ్డి, రాజన్న, కృష్ణమూర్తి, దుబ్బాక రత్నాకర్, వంగ అర్జున్, ఆలకుంట్ల యాదగిరి, సాయిలు, చిలుపూరం సోమయ్య, రామచంద్రు, మేకల సంపత్, దశరథ, మోహన్, యూత్ నాయకులు, రమేష్, మధు, శ్రీకాంత్, రాజు కుమార్, దాసగని భరత్, శ్రీకాంత్, అరుణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నీకు దమ్ముంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి బీసీ బిడ్డకు ఇవ్వు

**– కేటీఆర్ కు చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు "బండి సుదర్శన్ గౌడ్" సవాల్**

**– కేటీఆర్..మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదనీ తీవ్ర విమర్శలు**

**– బీసీ కుల గణనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న బండి సుదర్శన్ గౌడ్**

**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :**

బీసీలపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముసలి కన్నీరు కారుస్తున్నారని, కేటీఆర్ కు దమ్ముంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ బిడ్డకు అప్పజెప్పాలని లేదా ప్రతిపక్ష నాయకుని హోదాలో ఉన్న కేసీఆర్ స్థానంలో బీసీలకు అవకాశం కల్పించాలంటూ చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి సవాల్ విసిరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీ కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీ కులగణన మీద కేటీఆర్ మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో ఎంత జనాభా ఉంటే అంత వాటా అని చెప్పారన్నారు. అసెంబ్లీలో ఇప్పటికే బీసీ కులగణన బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.బీసీ కులగణన కోసం జీవో విడుదల చేశారని..త్వరలోనే కులగణన జరుగుతుందని సీఎం చెప్పారన్నారు. 42శాతం రిజర్వేషన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. "మేము అడిగితే చేశారని చెప్పుకునే కుటిల బుద్ధితో బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని, పదేళ్లలో కులగణన చేయాలనే ఆలోచన ఎందుకు మీకు రాలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రెసిడెంట్..వర్కింగ్ ప్రెసిడెంట్..అసెంబ్లీ ప్రతిపక్ష నేత పదవుల్లో బీసీలు ఎవరూ లేరనీ, మీలాగా తండ్రి చాటున కొడుకుగా..మామ చాటున అల్లుడిగా రేవంత్ రెడ్డి ఎదగలేదంటూ తీవ్రంగా విమర్శించారు.



**కేటీఆర్‌కు సవాల్ విసిరే హక్కు లేదు..**

పీసీసీ చీఫ్ పదవి బీసీలకు ఇచ్చామన్నారు. భవిష్యత్‌లో బీసీలకు మరిన్ని అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని టిపిసిసి చీఫ్ గా బీసీ బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ కు పగ్గాలు అప్పజెప్పిందన్నారు. మీరు కూడా మాకు డెడ్ లైన్ పెట్టడం ఎంటని..? బీసీ కులగణన చేసి తీరుతాం..హైకోర్టు కూడా మూడు నెలలలో నివేదిక పంపాలని సూచించిందని, తప్పక చేస్తామని, మా పాలన చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, మీ పార్టీలో..ప్రభుత్వంలో ఆ నలుగురే ఉన్నారు.. ఇప్పుడు కూడా ఆ నలుగురే మిగులుతారనీ ఎద్దేవా చేశారు. తొమ్మిది ఏళ్ల మీ విధ్వంస పాలనను గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నామని, గల్ఫ్ కార్మికులను మీ ప్రభుత్వం పట్టించుకోలేదని, వారి కోసం మా ప్రభుత్వం జీవో తీసుకువచ్చిందన్నారు. గల్ఫ్ కార్మికులు మరణిస్తే..ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని, బీఆర్ఎస్ గా పేరు మార్చుకోవడంతోనే తెలంగాణ ప్రజలతో మీ పేగు బంధం తెంచుకున్నారన్నారు. కేటీఆర్ సుద్దపూస మాటలు మానుకోవాలని, కేటీఆర్‌కు బీసీ కులగణన నవంబర్ లోగా చేయకపోతే ప్రత్యక్ష పోరాటం అంటున్నారు. కేటీఆర్‌కు సవాల్ విసిరే హక్కు కూడా లేదని, తొమ్మిది ఏళ్లు మీరు ఏం చేశారని మేము తప్పక బీసీ కులగణన చేసి తీరుతామన్నారు సమగ్ర కుటుంబ సర్వేతో కోడి గుడ్ల లెక్కలు కూడా తీశారని, ఆ సర్వే రిపోర్ట్ బయట పెట్టకుండా ఏం చేశారన్నారు. ఆ రిపోర్ట్‌ను మీ స్వార్ధానికి ఉపయోగించుకున్నారంటూ ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# బీఆర్ఎస్ ఉనికి కోసం పాకులాడుతున్న మాజీ ఎమ్మెల్యే

**– కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,**

**శాయంపేట సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి :**



బీఆర్ఎస్ పార్టీలో రాజకీయంగా తన ఉనికిని చాటుకోవడానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాకు లాడుతున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఎద్దేవా చేశారు. మండలంలోని ప్రగతింగారంలో ఇటీవల గణేశుడి శోభాయాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణపై బుధవారం హనుమకొండలో మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో నిరసన తెలిపారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నిమజ్జనంలో జరిగిన చిన్న ఘటనను రాద్ధాంతం చేసి, గొడవలు సృష్టించారని, దీనిపై పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారని అన్నారు. ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పోలీసులు అధికార పార్టీ నాయకుల కనుసైగల్లో పనిచేస్తే కాంగ్రెస్ నాయకుల పై కేసులు ఎందుకు నమోదు అవుతాయో గుర్తించాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉండగా మైలారం గ్రామంలో గ్రామ పంచాయతీలో వినాయకుడిని ప్రతిష్టిస్తే అధికార బలంతో పోలీసులతో లాఠీచార్జి చేయించి, నవరాత్రులు పూర్తికాకుండానే నిమజ్జనం చేయించి, పోలీసులు మిమ్మల్ని సంతృప్తిపరిచారా అని ప్రశ్నించారు. మండలంలో దళిత బంధు పథకం ఇప్పిస్తామని దళితుల వద్ద తాజా మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి లక్షల్లో వసూళ్లకు పాల్పడ్డాడని, ఈ క్రమంలో ఓ దళితుడి వద్ద లక్ష తీసుకొని అడ్డంగా దొరికిపోయిన మాజీ ఎంపీపీని సమర్థిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీపీ పెద్దకోడేపాక, ప్రగతి సింగారం, కొత్తగట్టు సింగారం గ్రామాలలో పనులు చేయకుండా ఇంజనీరింగ్ అధికారులను బెదిరించి అవినీతికి పాల్పడ్డాడని, ఎంపీటీసీలు అప్పటి జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి ఫిర్యాదు చేస్తే తప్పు చేయని వారు ఎవరు ఉన్నారు అని వ్యాఖ్యానించిన మీరు నేడు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీసులపై నిందలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు చిందం రవి, వైనాల కుమారస్వామి, బోనపల్లి రఘుపతి రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, వైద్యుల వెంకటరాజు రెడ్డి, శానం కుమారస్వామి, చిట్టి రెడ్డి జంగారెడ్డి, నిమ్మల రమేష్, మోరే శ్రీను, కందగట్ల రవి, లడే రాజ్ కుమార్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరమార్శించిన మాజీ జెడ్పిటిసి పులి



**టేకుమట్లసెప్టెంబర్ 19ప్రజాజ్యోతిన్యూస్ :**

మండలంలోనిగర్మిళ్లపల్లి,గ్రామంలోరేణుకుంట్లసారమ్మ,దాసారపురాజయ్య, ఎంపేడ్ గ్రామంలో కూర నిర్మలరెడ్డి వివిధకారణాలతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జడ్పిటిసి పులితిరుపతిరెడ్డి. వారి వెంట కాంగ్రెస్‌పార్టీమండలప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం,మండల ఉపాధ్యక్షులుమోతే రాజమౌళి,మాజీవైస్ ఎంపీపీ సట్లకొమురయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కూర వెంకటరాజిరెడ్డి, లచ్చిరెడ్డి,రవీందర్ రెడ్డి సోరుపాక సదానందం, బొజ్జపెల్లి ప్రభాకర్, చాటకొళ్ళమల్లయ్య, ఉడతవెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాడైపోయిన ట్రాన్స్ఫార్మర్లను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలి .

**–ట్రాన్స్కో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**



**కేసముద్రం, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**

వరదలతో కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల్లో దెబ్బతిన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను వెంటనే తొలగించి కొత్తవి ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. కేసముద్రం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 11 డి టి ఆర్ ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిని విద్యుత్ సరఫరా సక్రమంగా కావడంలేదని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ట్రాన్స్కో ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి వివరించారు. రెండు రోజుల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను కొత్తవి ఏర్పాటు చేసేలా అధికారులకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన అధికారులు కేసముద్రం మండలంలో దెబ్బతిన్న 11 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మార్చేందుకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి.

స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం, కొండాపురం గ్రామానికి చెందిన గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.డి ఖాదీర్ బాబాయ్ ఎండి ఖలీల్ మరణించగా గురువారం వారి పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించిన బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి ఖదీర్, నాయకులు మాదరపు అశోక్,ఎనగందుల మురళి, కళ్యాణ్ గౌడ్, రాజారపు రాజు, పేరాల సదయ్య, అబ్దుల్ ఖాదిర్ పాష, సింహాద్రి, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందుల స్వైర విహారం తో పంట నష్టం,



శాయంపేట సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి :

మండలంలోని మైలారం గ్రామంలో శివారులో సర్వేనెంబర్ (498)లో 3.20గుంటలు రైతు భూతం తిరుపతి గలదు, ఈ పంట భూమి మొత్తం విస్తీర్ణంలో మొక్కజొన్న వేసుకున్నాడు, గత రెండు రోజులుగా వందలాది అడవి పందుల గుంపులు పంట చేనులో పడి పంటను మొత్తం విధ్వంసం చేసి చేతికి అందిన పంట చేజారి పోయింది. దీనిపై వెంటనే వ్యవసాయ అధికారులు స్పందించి విచారణ జరిపించి రైతు భూతం తిరుపతి కి జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయ అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతుకు తగు న్యాయం చేయాలని రైతు వేడుకున్నాడు.

## తన్విందర్ సింగ్ పై చర్యలు తీసుకోవాలి

**– ఐ ఎన్ టి యు సి మండల ప్రెసిడెంట్ మారపెల్లి రాజేందర్,**

శాయంపేట సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి :

రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే తన్విందర్ సింగ్ ని అరెస్ట్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఐ ఎన్ టి యు సి మండల ప్రెసిడెంట్ మారపెల్లి రాజేందర్ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా ఉండాల్సిన వ్యక్తి, అప్రజాస్వామ్యబద్ధంగా మాట్లాడటం చాలా బాధాకరమణి, ఆయనని వెంటనే బిజెపి నుండి భర్తరఫ్ చేయాలనీ అన్నారు.దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసినటువంటి కుటుంబం రాహుల్ గాంధీదని కొనియాడారు.

# పేదల కళ్లల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మరిపెడ సెప్టెంబర్19,(ప్రజా జ్యోతి) :

పేదల కళ్లల్లో ఆనందం నింపడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మరిపెడ మండలంలో 160 చెక్కులను, చిన్న గూడూర్ 16 చెక్కులను పంపిణీ చేశారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్



ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సైదులు, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు తాజుద్దీన్, మరిపెడ మండల అధ్యక్షులు పెల్లి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసే అధికారం సంగెం మండలధ్యక్షుడికి లేదు...!

**-వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ లెటర్ ప్యాడ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి,లెటర్ ప్యాడ్ తీసుకువచ్చి సస్పెండ్ చేసిన మాదవరెడ్డి**

**-మేము పార్టీలో ఎం తప్పు చేశామో చెప్పాలి**

**-మేము బహిరంగా చర్చకు సిద్ధం..మీరు సిద్ధమా..!**

**-సవాలు విసిరిన మందాటి లక్ష్మారెడ్డి ఏలీయా**



సంగెం,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకులమైన మమ్మల్ని సస్పెండ్ చేసే అధికారం సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాదవరెడ్డి కి లేదని కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి మందాటి లక్ష్మారెడ్డి ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మెట్టుపల్లి ఏలీయా అన్నారు.గురువారం రోజున వారు మాట్లాడుతూ..తమ పై క్రమశిక్షణ చర్య తీసుకునే ముందు తమ వివరణ తీసుకున్న తరువాతే ఏమైనా చర్యలు తీసుకోవాలన్న అవగాహన కూడా వారికి లేకపోవడం బాధాకరం అన్నారు.గత 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేశామని,టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లామని అన్నారు.మొన్నటికి మొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రేవూరి ప్రకాష్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తే ఎండనక వాననక ప్రకాష్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డామని అన్నారు.మేము కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక పనులు ఏం చేశామో చెప్పాలని అన్నారు.ఎలాంటి వివరణ అడగకుండా మమ్మల్ని ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించారు.మేము కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉంటే మా ఆస్తులు అమ్ముకొని కూడా పార్టీని నడిపించామని చెప్పారు.మేము మీలాగా అక్రమంగా మట్టి మొరం వ్యాపారుల దగ్గర కానీ వైన్ షాపుల దగ్గర గాని వెంచర్స్ దగ్గర గాని డబ్బులు వసూలు చేయలేదని అన్నారు.అక్రమంగా డబ్బులు ఎవరు వసూలు చేస్తున్నారో స్థానిక ఎమ్మెల్యే కి మండల నాయకులకి అందరికీ తెలుసని అన్నారు.మేము ఆస్తులు అమ్ముకొని రాజకీయం చేస్తున్నాం గానీ,మీలాగా అక్రమ వసులకు పాల్పడడం లేదని అన్నారు.మాకు వ్యక్తిగతంగా చొల్లేటి మాధవరెడ్డికి మాకు గొడవ కారణంగా ఆ గొడవ కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని కక్షపూరితంగానే మాపై బురద జల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ లెటర్ ప్యాడ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి,లెటర్ ప్యాడ్ తీసుకువచ్చి సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు.మేము మండల నాయకులం కాదని,జిల్లా నాయకులమని మమ్మల్ని జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాత్రమే పత్రికా సమావేశం పెట్టి సస్పెండ్ చేస్తున్నామని చెప్పితే తప్ప మండల నాయకులకు సస్పెండ్ చేసే అధికారం లేదని అన్నారు.మేము మీలాగా బయట పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీలో చేరలేదని అన్నారు.మేము పార్టీకి చేసిన నష్టం ఏమిటో చెప్పాలని మీడియా సమక్షంలో సాక్షాలు చూపెట్టాలని సవాల్ విసిరారు.లేనిపక్షంలో టీపీసీసీ ఏఐసీసీ అధ్యక్షుల వద్దకు వెళ్లి మీ బండారం బయటపెడతామని అన్నారు.మేము బహిరంగ చర్చకు సిద్ధం మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు.మేము అన్ని ఆధారాలు తో వస్తాం మీరు కూడా అన్ని ఆధారాలతో రండి బహిరంగ చర్చలోమాది తప్ప మీది తప్ప అని తేలితే కాంగ్రెస్ పార్టీ నుండి మేము రాజీనామా చేసి వెళ్ళిపోతామని లేని పక్షంలో మీరు రాజీనామా చేయడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**మరిపెడ,సెప్టెంబర్19,(ప్రజా జ్యోతి)**

మనమందరం సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సిడిపిఓఎల్లమ్మ అన్నారు. మరిపెడ ఐసీడీస్ పరిధిలో ఉన్న అంగన్వాడీ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న అంగన్వాడీ సూపెర్వైసోర్ మరియు ఆరోగ్య సిబ్బంది తో సప్లమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం మరియు హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యంగా పోషణ లోపం ఉన్నా, రక్తహీనత, బరువు తక్కువ, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేసి చికిత్స చేయడం అవసరమైతే జిల్లా కేంద్రాలలో చికిత్స అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రవి, డాక్టర్ చైతన్య, డాక్టర్ సౌజన్య,పల్లె దవాఖాన సిబ్బంది



డాక్టర్ వాణి సతీష్, సిరి,ఝాన్సీ, సిరి సాయిశ్రీ సూపెర్వైసోర్స్ ఉషారాణి, పద్మ, రాజ్యలక్ష్మి, రాణి, ఏఎన్ఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టులో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న గ్రామ కార్యదర్శికి లిఖితపూర్వ ఫిర్యాదు చేయాలి.

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి**

**కేసముద్రం, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**

కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్టులలో వార్డుల వారీగా విభజన జరిగిందని,ఒక కుటుంబం ఒకే వార్డు కింద వచ్చే విధంగా రాజకీయ పార్టీలు చూసుకోవాలని మండల అధికారులు చెప్పడం జరిగిందన్నారు. ఓటర్ లిస్టులో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న గ్రామ కార్యదర్శికి లిఖితపూర్వ ఫిర్యాదు చేయండని తెలిపారు. అదేవిధంగా ఈమధ్య రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వల్ల మరియు కేసముద్రం స్టేషన్,కేసముద్రం విలేజ్,అమీనాపురం, అర్పణ పల్లి,నారాయణపురం, గ్రామాలలో వరదలతో ఇండ్లలోకి వరద నీరు చేరి నష్టపోయిన కుటుంబాలను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆయా ప్రాంతాలను పర్యటించి స్థానిక అధికారులను నష్టపోయిన ప్రతి కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన ప్రకారం బాధిత కుటుంబానికి రూ.10 వేల రూపాయలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులనుకోరడం జరిగింది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సలహాలు వేం నరేందర్ రెడ్డి,మహబూబాబాద్



ఎంపీ పోరిక బలరాం నాయక్,స్థానిక పరిస్థితులు తెలుసుకొని అధికారులకు బాధితులకు సహాయం చేయమని చెప్పడం జరిగింది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగా కాకుండా,కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటించిన ప్రకారంగా మొత్తం 368 కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది. వరద బాధితులకు నష్టపరిహారం ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కల్లెం,శ్రీనివాస్ రెడ్డి, జన్ను కట్టయ్య,లింగాల నేతాజీ,ఇనుముల కర్ణాకర్,మందుల కృష్ణమూర్తి,వేల్పుగొండ ఏలియా,కాసు సతీష్,కొనకటి మహేందర్,సామ శీను,కొడారి కిరణ్,సింగిరెడ్డి కృష్ణ,లాకావత్ బాలు,తుమ్మనపల్లి వెంకట రామ నరసయ్య పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న జిపి కార్యదర్శిలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలి



**కేసముద్రం ,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

ఓటర్ల జాబితా పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న జిపి కార్యదర్శులకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో ఉదయశ్రీ అన్నారు. గురువారం కేసముద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీల ప్రజలు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో డి జయశ్రీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితా పై



ఎలాంటి అభ్యంతరాలు ఉన్న ఈనెల 21 వరకు ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యదర్శి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లయితే సరి చేయడం జరుగుతుందని ఈనెల 28న ఫైనల్ ఓటర్ పబ్లికేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ హరి ప్రసాద్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి,రామడుగు వెంకటాచారి ,చాగంటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహణ



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని నరసింగాపురం గ్రామంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, నిర్మల ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు, తల్లులకు, బాలింతలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని పోషణ లోప రహిత సమాజంగా మార్చాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్బీ ఎస్ కే డాక్టర్ రజినీకాంత్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆర్బి ఎస్ కే ఏఎన్ఎం, అంగన్వాడి ఆయా ఉప్పలమ్మ, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షలు పెట్టి కట్టారు లక్షణంగా వదిలేశారు

**- ఆరు సంవత్సరాలు కావస్తున్న నిరుపయోగంగా ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్**

**పర్వతగిరి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక లో గత ఆరు సంవత్సరాలుగా మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా ఉంది. గ్రామంలో ఒకే వాటర్ ట్యాంక్ ఉండడంతో ఎండాకాలంలో త్రాగునీటి సరఫరకు ఇబ్బందిగా ఉందని. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ నిధులు 75 లక్షలతో కొంకపాకగ్రామంలోని గొల్లపల్లె షాపూర్కు వెళ్లే రోడ్డు పక్కనా కొత్త వాటర్ ట్యాంక్ నిర్మించారు. అప్పటి ఎమ్మెల్యే ఆరురి రమేష్ తేదీ: 31/07/2018 నాడు ప్రారంభించారు. ప్రారంభోత్సవం అయితే అయింది. కానీ ఇప్పటివరకు వాటర్ ట్యాంక్ నిరుపయోగంగానే ఉంది. సంబంధిత అధికారులకు ప్రజా ప్రతినిధులకు అప్పటి కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇట్టి వాటర్ ట్యాంకు నీటి సరఫరా జరిగితే చాలా వరకు త్రాగునీటి సమస్య తగ్గుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా కొత్తగా వచ్చిన కార్యదర్శి చొరవ తీసుకొని ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి ఇట్టి వాటర్ ట్యాంక్ ను పునరుదించగలరు అని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. సంబంధిత అధికారి వివరణ మేము బదిలీపై కొత్తగా వచ్చాము మాకు ఏమీ తెలియదని సమాధానం చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సంబంధిత ఆఫీసర్లపై కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# నగరంలో నయీం గ్యాంగ్ తరహా నేరాలు

- నిందితులను అరెస్టు చేసిన మిల్స్ కాలనీ పోలీసులు
- ఆటో స్వాధీనం



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**
నగరంలో నయీం గ్యాంగ్ లాగ ఎదగాలనే ఆలోచనతో నేరాలకు పాల్పడుతున్న వారి ఆట కట్టించారు మిల్స్ కాలనీ పోలీసులు. గురువారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో వరంగల్ ఏసిపీ నందిరామ్ నాయక్ నిందితుల అరెస్టు చూపుతూ కేసు వివరాలు తెలియజేశారు. నగరానికి చెందిన నమ్మనికోట్ల మల్లికార్జున్ అలియాస్ మల్లేష్ మరియు గడ్డం సంపత్ అలియాస్ సమోసా సంపత్ ఇద్దరు కలిసి సెప్టెంబర్ 12న సాయంత్రం కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోట ప్రాంతానికి చెందిన ఆకుతోట సంపత్ అనే యువ రైతు పొలం పనులు పూర్తి వెళ్లి ఇంటికి వస్తుండగా నేరస్తులు ఇద్దరు బిఆర్ నగర్ సెంటర్ వద్ద రోడ్ మీద ఆటో అడ్డంగా పెట్టుకొని ఉండి మల్లికార్జున్ ఉమ్మి వేయగా అది యువ రైతు సంతోష్ మీద పడడటంతో ఎందుకు అలా ఉమ్మినావు అని ప్రశ్నించడంతో సదరు యువ రైతుని చంపి ప్రజలని భయబ్రాంతులకు గురి చేయాలనీ విచక్షణ రహితంగా కర్రతో, చేతులతో దాడిచేశారు. ఇట్టి సంఘటనపై ఆకుతోట సంపత్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేసి నేరస్తులని గురువారం బీరన్నకుంట ప్రభుత్వ పాఠశాల వద్ద మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ పీ మల్లయ్య మరియు ఎస్సై సురేష్ అరెస్ట్ చేయడం జరిగింది. నిందితులు గతంలో అనేక నేరాలలో జైలుకి వెళ్లినట్లు తెలిపారు. నమ్మనికోట్ల మల్లికార్జున్ 2002 వ సంవత్సరంలో మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తిని చంపి అట్టి కేసులో 11 సంవత్సరాల జైలు శిక్ష అనుభవించి 2016 సంవత్సరంలో బయటకు వచ్చాడు. మరియు గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయుధాలు కలిగి ఉన్న కేసు నమోదు అయింది. గడ్డం సంపత్ 2018 సంవత్సరంలో మేడారం జాతరలో ఒక మర్డర్ చేసి జైలుకి వెళ్ళి వచ్చాడు. అలాగే వర్దన్నపేట పోలీసు స్టేషన్ లో అటెంప్ట్ మర్డర్ కేసు, మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ నందు మూడు కొట్టుకున్న కేసులు కలవు. నల్గొండ వన్ టౌన్ పోలీసు నందు అటెంప్ట్ మర్డర్ కేసు, ఇంతేహాజర్ గంజ్ పోలీసు స్టేషన్ లో కొట్టుకున్న కేసు ఉన్నాయని తెలిపారు. మల్లికార్జున్, గడ్డం సంపత్ ఇద్దరు కలిసి నయీం లాగ వరంగల్ లో పెద్ద డాన్ ల లాగ ఎదగాలని నిర్ణయించుకొని ప్రతి చిన్న విషయంలో కూడా జనాలని కొట్టి భయ బ్రాంతులకి గురి చేయాలనీ చాల మందిని కొట్టి హింసించారు. ఇద్దరి మీద సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో 2017 సంవత్సరంలో కొట్టుకున్న కేసు, హసన్పర్తి పోలీస్ స్టేషన్ లో 2018 కొట్టుకున్న కేసులు ఉన్నాయి. బి.ఆర్ నగర్ లో జనాలని భయపెట్టాలని డిసెంబర్ 31, 2023న గీరబోయిన మహేందర్ అలియాస్ మహేష్ అనే వ్యక్తిని అందరూ చూస్తుండగా చంపడానికి ఇద్దరు కలిసి కత్తితో పొడిచినారు. ఆ కేసులో జైలుకి వెళ్ళి బెయిలు పైన బయటకి వచ్చిన తర్వాత మల్లికార్జున్ హైదరాబాద్ వెళ్ళి ఆటో నడుపుకుంటున్నాడు. గడ్డం సంపత్ కూలీ పనులు చేసేవాడు. వారి స్నేహితుడు అయిన ప్రసాద్ చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులని పరామర్శించడానికి బి.ర్ నగర్ కి తేది ఈ నెల 12వ తేదీన వచ్చి ప్రసాద్ కుటుంబ సభ్యులని కలిసి బిఆర్ నగర్ సెంటర్లో ఉండి ఎస్ ఎస్ ఆర్ తోటకు చెందిన యువరైతు సంపత్ పై దాడి చేశారు. అనంతరం హైదరాబాద్ కి ఆటో లో పారిపోయారు.గురువారం మళ్ళీ బి.ఆర్.నగర్ కు వచ్చి మల్లికార్జున్ ఇంటికి వెళ్లి అనంతరం గడ్డం సంపత్ ఇంటికి కూడా వెళ్దామని ఆటోలో వెళ్తుండగా బీరన్నకుంట ప్రభుత్వ స్కూల్ దగ్గర పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుండి ఆటో స్వాదీనం చేసుకున్నారు. సమావేశంలో మిల్స్ కాలనీ సీఐ పీ మల్లయ్య, ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పున్నేల్ గ్రామంలో ప్రజా పాలన స్వచ్ఛభారత్ కార్యక్రమం



**అయినవోలు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పున్నేల్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ బండ చెరువు దగ్గర చెత్తను ఊడ్చి శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పున్నేల్ గ్రామ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ ప్రజలందరూ తడి చెత్తలో పొడి చెత్త ను వేరుగా డబ్బాలలో వేసి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్, కారోబార్ నిరంజన్, పి ఎస్ సి డాక్టర్, ఆశా వర్కర్లు, ఆయాలు, అంగన్వాడి టీచర్లు ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఎంపీ కడియం కావ్య.



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 ( ప్రజాజ్యోతి ) :-**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి 70వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఈ ఆర్ ఎల్ గార్డెన్ లో గురువారం జరిగిన ఈ వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నజీర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు నరేందర్ రెడ్డి కి పుష్ప గుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బస్ షెల్టర్ కోసం కలెక్టర్ కు వినతి పత్రం.

**వెంకటాపురం సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని సూరవీడు గ్రామ పంచాయతీలో విద్యార్థులు ఉన్నత చదువులకై ఆలుబాక పాఠశాలకు,ఇంటర్ విద్యార్థులు చర్ల కళాశాలకు వెళ్ళుటకు బస్సు కోసం వచ్చి రోడ్డుమీద ఎదురు చూడడం చాలా ఇబ్బందికరంగా మారింది.మరోవైపు ఇసుక లారీలు ప్రమాదంతో పొంచి ఉండి రోడ్లపై తిరగడంతో విద్యార్థిని,విద్యార్థులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. వర్షాకాలంలో వర్షంలో తడుస్తూ విద్యార్థిని, ఎండాకాలం ఎండలో నిల్సోవడం చాలా ఇబ్బందికరంగా ఉంది.దీన్ని గమనించిన స్థానిక యువత ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు బస్సు షెల్టర్ కావాలని వినతి పత్రం అందజేశారు.కలెక్టర్ ఈ విషయంలో సానుకూలంగా మాట్లాడి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం బోదాపురం గ్రామపంచాయతీకి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక జిపిఎస్ పాఠశాల భవనం 40 సంవత్సరాలు పైబడిందని వర్షాకాలంలో చాలా ఇబ్బందిగా మారిందని అదనపు తరగతి గది కావాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఎదిర పంచాయతీ ఏకన్నగూడెం గ్రామంలో జిపిఎస్ పాఠశాల కావాలని గ్రామస్తులు దరఖాస్తు అందించడం జరిగింది.

# మానవత్వానికి నిలువెత్తు రూపం..శ్రీరామ్ చిట్ ఫైనాన్స్

-వరద బాధితులకు అండగా సీఎం సహాయ నిధికి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ రూ. కోటి విరాళం

-సీఎం రేవంత్ రెడ్డికి కోటి రూపాయల చెక్ ను అందజేస్తున్న బృందం



**మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి:**
ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితులకు అండగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ రూ. కోటి విరాళాన్ని అందజేసి మానవత్వానికి నిలువెత్తు రూపంగా ఆ యజమాన్యం నిలబడింది. గురువారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వైయస్ చక్రవర్తి నేతృత్వంలో ఆ కంపెనీకి చెందిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె ఆర్ సి శేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి ప్రవీణ్ రెడ్డి, మహిపాల్ రెడ్డిలతో కూడిన బృందం సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కోటి రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వైయస్ చక్రవర్తి మాట్లాడారు. తమ సంస్థ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సెక్టార్ (వ్యాపార రంగంలో) అగ్రగామిగా కొనసాగుతూనే..విపత్తులు సంభవించినప్పుడు..తమ బాధ్యతగా సామాజిక స్పృహతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ సంస్థ తరపున కోటి రూపాయల చెక్ ను అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి కోటి రూపాయల చెక్ ను విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. ప్రకృతి విపత్తులో నష్టపోయిన వరద బాధితులు తిరిగి కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు వైయస్ చక్రవర్తి తెలిపారు. అదేవిధంగా మొగుళ్లపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి కుమారుడు చదువు మహిపాల్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా..ఆపదలో ఉండే వారికి అపన్న హస్తం అందించే మనస్తత్వం కలిగిన చదువు మహిపాల్ రెడ్డి రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు రెండు కోట్ల రూపాయల విరాళాలు ఇవ్వడంలో తనదైన పాత్ర పోషించడంతో ఆయన అధికారులు, మేధావులు, ప్రజల ప్రశంసలను పొందుతున్నారు.

# స్నేహ సేవా ఫౌండేషన్ నూతన కమిటీ అధ్యక్షుడు పాగాల నరేందర్ రెడ్డి

**హనుమకొండ జిల్లా కమలాపూర్, సెప్టెంబర్19( ప్రజాజ్యోతి):**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కానిపర్తి గ్రామ స్నేహ సేవా ఫౌండేషన్ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది . స్నేహ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు: మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గౌరవ అధ్యక్షులు: తొగరి హనుమయ్య (మాజీ ఎంపీడీవో), కోడిగూటి బాలరాజు , జనగాని సాంబయ్య (మాజీ ఉపాధ్యక్షుడు), జనగాని కుమారస్వామి ( మాజీ ప్రధాన కార్యదర్శి) మాదిరెడ్డి మహేందర్ రెడ్డి (మాజీ ఎంపీటీసీ), కొత్తూరు ఇంద్రసేన (మాజీ అధ్యక్షుడు మరియు మాజీ సర్పంచ్), కన్నబోయిన సమ్మయ్య ( మాజీ సర్పంచ్), ధర్మముల వెంకట్ స్వామి (మాజీ సర్పంచ్ ), కన్నెబోయిన విజయ ప్రసాద్ (మాజీ సర్పంచ్) దర్మల లక్ష్మీ సదానంద (మాజీ సర్పంచ్ ), మాట్ల రవీందర్ ( మాజీ సర్పంచ్), ఇసంపల్లి ఉపేందర్ (మాజీ ఉపసర్పంచ్), ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి,అధ్యక్షులు: పాగాల నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారాణి, వర్కింగ్ అధ్యక్షుడు: జనగాని సుమన్ గౌడ్ కోశాధికారి: జనగాని రామ్మోహన్, సహాయకార్యదర్శి కన్నెబోయిన అశోక్, ప్రధాన సలహాదారులుబిఓల్లాల శ్రీనివాస్, మాటూరి రమణ చారి , సందెల మొగిలయ్య, జనగాని వీరస్వామి, లిసంయుక్త కార్యదర్శి కోడిగూటి చేరాలు, దొంతుల నాగేశ్వరరావు,



జనగాని కుమారస్వామి, (దుకాణం) బూజుగుండ్ల రమేష్, పర్లపెల్లి శ్రీశైలం, పెండం ఉమారాణి, వడ్లకొండ సంతోష్, జనగాని రమేష్, జనగాని ప్రభాకర్( దండేపల్లి) ,సన్నపు దివ్య, సన్నపు పద్మ , ఇసంపల్లి శోభా, ప్రభాకర్ ,ఇసంపల్లి రమేష్, సాంస్కృతిక కార్యదర్శి మామిండ్ల పద్మావతి, జనగాని ప్రశాంత్, స్పోర్ట్స్ కార్యదర్శులు దాసరి రమేష్, కన్నెబోయిన కిరణ్, ధర్మల ప్రతాప్, దర్మల శ్రీకాంత్, మీడియా కోఆర్డినేటర్ మండ రాజ్ కుమార్, సన్నపు నానాజీ , కత్తెర్ల క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శులులి దెబ్బేట అశోక్, జనగాని శివకృష్ణ, జనగాని అశోక్ , ధర్మల మొగిలయ్య , సిరిపాక రాజమౌళి, దెబ్బేట స్వర్ణలత , సన్నపు అనిత, ధర్మల సప్న, బాడీ ఫ్రీజర్ కోఆర్డినేటర్, యాలాల ఎల్లస్వామి.

# పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ తక్షణమే అందుబాటులోకి తేవాలి

**-నగర మేయర్ గుండు సుధారాణి**

**-వాహనాల నిర్వహణ, శానిటేషన్ అధికారులతో సమిక్ష సమావేశం**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):**

పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ తక్షణమే అందుబాటులో కి రావాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వాహనాల ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్ లతో జరిగిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సానిటేషన్ నిర్వహణ సంబంధిత వాహనాలు మరమ్మతుల కోసం వస్తే వెంటనే రిపేర్లు పూర్తి చేయించాలని అన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్ ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని, అధికారులు సమన్వయంతోసాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ ప్రక్రియలో ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. అన్ని డివిజన్ లలో సానిటేషన్ మెరుగుపడడానికి సిబ్బంది అధికారులు సమష్టిగా పని



చేయాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు. బల్దియా వ్యాప్తంగా వీధి దీపాల నిర్వహణ క్రమబద్ధంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. నయింనగర్ బ్రిడ్జి , సుందరికరణలో భాగంగా వర్టికల్ గార్డెన్స్, తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఇన్చార్జి ఎస్ ఈ రాజయ్య, హెచ్ ఓ రమేష్, ఈ ఈ మహేందర్, శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల పని వేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి

**-టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు : పత్తి వెంకటాద్రి**

**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :**

గురుకులాల పని వేళలను శాస్త్రీయంగా నిర్వహించాలని టిఎస్ యుటిఎఫ్ కొడకండ్ల మండల అధ్యక్షుడు పత్తి వెంకటాద్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల సొసైటీలలో ఒకే పని వేళలను నిర్ణయిస్తూ జీవో 16 పేరుతో ఉత్తర్వులు జారీ చేశారని, ఈ టైం టేబుల్ శాస్త్రీయంగా లేదని, గురుకుల పాఠశాలల పని వేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలని, ఉపాధ్యాయులు ఒత్తిడి లేకుండా పనిచేసేటట్లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4: 30 వరకు నిర్వహించాలని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, మెస్ చార్జీలు పెరిగిన రేట్లకు అనుగుణంగా ఇవ్వాలని కోరుతూ టిఎస్ యుటిఎఫ్ కొడకండ్ల మండల అధ్యక్షుడు పత్తి వెంకటాద్రి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మొండ్రాయి ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలలో లంచ్ అవర్ లో నల్ల బ్యాడ్జీల నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్.డి. మొయిజుద్దీన్, బి. సైదులు, ఎంజెపి మొండ్రాయి



పాఠశాల ఉపాధ్యాయినీలు ప్రిన్సిపాల్ స్నేహలత, ఏటీపీ రూప, లావణ్య, రేణుక, మంజుల, సుమలత, సింధియా, పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.

**-బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో రక్తదానం..**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి :**

ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదినం పురస్కరించుకొని సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా యువ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని సర్టిఫికెట్స్ అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు తీగల భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం గౌడ్ , కొలను సంతోష్ రెడ్డి , ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి , ముత్యాల శ్రీనివాస్ , నర్మెట్ట శ్రీనివాస్ , మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతతోటే కాంగ్రెస్ కు బంగారు భవిష్యత్తు

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి .**



**ఆత్మకూర్ , సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి :**

గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలను గుట్టు రట్టు చేసి ప్రజలకు తెలియజేసి కాంగ్రెస్ ప్రభుత్వ విజయానికి యువతే కారణమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండలంలోని యువత హనుమకొండ లోని ఎమ్మెల్యే నివాసములో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో యువత ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. వారందరికీ ఎమ్మెల్యే స్వీట్ తినిపించి మీ యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమే అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ధనిక రాష్ట్రాన్ని దోపిడీ చేసి అప్పుల రాష్ట్రంగా మార్చిన విషయాన్ని ప్రజలకు తెలియజేయడంలో యువత కీలకపాత్ర వహించిందన్నారు. మీలాంటి యువతతోనే కాంగ్రెస్ కు బంగారు భవిష్యత్తు ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ స్కాలర్ మంద శ్యామ్, మండల నరేష్, మంద వెంకటేష్, గాజుల నాగరాజు, కక్కరకొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏ లను విడుదల చేయాలి.

**-సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని కొనసాగించాలి.**

**-317 జిఓ ను రద్దు చేయాలి.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి :**



20 సెప్టెంబర్ రోజున జరుగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని,317 జిఓను రద్దు చేయాలని సీపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని కొనసాగించాలని దేశంలో కొన్ని రాష్ట్రాలలో ఓపిఎస్ విధానాన్ని కొనసాగిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు, తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని తెలంగాణ రాష్ట్రంలో కూడా సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టిఈఏ) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## తహసిల్దార్ ను కలిసిన బిజెపి నాయకులు



**బచ్చన్నపేట సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రం లో తహసిల్దార్ గా నూతన బాధ్యతలను చేపట్టిన మహిపాల్ రెడ్డి ని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి. మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో పేరుకుపోయిన రెవెన్యూ సమస్యలను పరితగతిన పూజలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గీస సందీప్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జిల్లా సోషల్ మీడియా కోబి కన్వీనర్ గద్ద రాజు,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు తమ ధృవీకరణ పత్రాల సమాచారం ఇవ్వాలి

**-జిల్లా క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు**

**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :**




జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులకు తెలంగాణ క్రీడాపాలసీ ద్వారా సహకారం అందించేందుకు సమాచారం సేకరిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన క్రీడల అధికారి చిర్ర రఘు ఒక ప్రకటనలో తెలిపారు. 2019 నుంచి ఇప్పటి వరకు క్రీడాపోటీల్లో ప్రతిభ కన బరిచిన క్రీడాకారులు తమ వివరాలను పొందుపరిచి, క్రీడల సర్టిఫికెట్కు 2 పాస్ ఫొటోలను జతచేసి ఈనెల 23లోగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయం రూం నో. ఎఫ్-25/ఎ, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము లో అందజేయాలని అయన కోరారు.

# నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సర్వే చేయండి.

**-నాలాల ఆక్రమణలను ఎట్టి పరిస్థితిల్లోను ఉపేక్షించేది లేదు..**

**-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి :**

గ్రేటర్ వరంగల్ పరిధిలో నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈనెల 17వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి నాలాలు, చెరువులు,ప్రభుత్వ భూముల ఆక్రమణల అంశాన్ని తీసుకువెళ్లారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు, సూచనల మేరకు గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, రెవెన్యూ, మున్సిపల్, సాగునీటి పారుదల, కుడా, టౌన్ ప్లానింగ్, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణల గురించిన వివరాలను ఆయా శాఖల అధికారులను



కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ నగరంలో నాలాల అభివృద్ధి, విస్తరణకు ప్రణాళికల రూపకల్పన చేయడానికి సర్వే నిర్వహించాలన్నారు. చెరువులు, కుంటలకు సంబంధించి ఎఫ్ టి ఎల్ పరిధిని సర్వే చేయించాలని, చెరువులు, కుంటల ఆక్రమణలు ఏ మేరకు జరిగిందనే వివరాల నివేదికను అధికారులు అందజేయాలన్నారు. నాలాల ఆక్రమణలను ఎట్టి పరిస్థితిల్లోను ఉపేక్షించవద్దని, ఆక్రమణలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్లు బావ్ సింగ్, కుడా పి.వో అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈ ఈ సురేష్ బాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

**-పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం.**

**- ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి .**

**ఆత్మకూర్ , సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి :**

గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించిన ఓటర్ల లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలనుసారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తాం ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా కూడా తెలియజేయాలన్నారు. మార్పుల చేర్పులపై అర్జీలను స్వీకరిస్తూ వాటిని పరిష్కరిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, జిల్లా



నాయకులు అల్వాల రవి, బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి కళ్యాణ్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజ్ కుమారస్వామి, ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షులు మైదం రవి, షేక్ సలీం పాషా, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి**

**- జన వికాస సంస్థ, శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్స్ చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**మరిపెడ సెప్టెంబర్19,(ప్రజా జ్యోతి) :**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ గ్రామంలో జన వికాస సంస్థ, శ్రీసత్య లయన్స్ కంటి హస్పటల్స్ చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంబిబిఎస్ డాక్టర్ గుగులోత్ రవికుమార్, శ్రీసత్య లయన్స్ కంటి హస్పటల్స్ చారిట్రబుల్ ట్రస్టు డాక్టర్ లయన్ రెడ్డి నాయక్ మరియు ప్రథం ఏడ్యుకేషన్ ఫౌండేషన్ వారి సహకారంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతు సీజనల్ వ్యాధుల పట్లు అపుమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులతోని జ్వరాలు బారిన పడి ఎంతో మంది బాధపడుతున్న సమయంలో ఉచిత వైద్య శిబిరం పెట్టి బీపీ, షుగర్ కి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా లయన్ దారవత్ రెడ్య నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోని, ప్రపంచాన్ని చూడాలనుకుంటే కంటితోనే సాధ్యమని, నయనం ప్రధానం అని పెద్దలు అందుకే చెప్పారు.మనము ఈ లోకానికి పరిచయం అయ్యేది కంటితోనే, కావున కంటిని జాగ్రత్తగా చూసుకోవాలి.మానవ శరీరానికి ఏ ఒక్క



భాగం పనిచేసిన చెయ్యకపోయినా కంటి చూపువుంటే లోకాన్ని జయించవచ్చు.ఈ ప్రపంచం ఎలా ఉందో ప్రకృతిని ఆస్వాదించేది కంటి చూపు వలనే, కావున ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేపించి, పరీక్షకు తగ్గ మందులు వాడి, ఆరోగ్యంగా కలకాలం కంటిని పదిలంగా ఉంచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ లయన్ రెడ్డి నాయక్, మేనేజర్ దారవత్ బాలు నాయక్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మోహన్ నాయక్, అంగోత్ అఖిల్ - ఆప్తమాలాజిస్ట్, ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర క్లస్టర్ ఇంచార్జి శ్రీహరి సింగ్, సరిత శ్రీహరి సింగ్ ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మానుకోట జిల్లా కోఆర్డినేటర్, ఏఎన్ఎం నాగమణి, సాయిశ్రీ,నర్సుచాయ్, సహ-కో. కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, డోనికిన ఉపేంద్ర, గుగులోతు నీలా, ఉప్పరి భారతమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గోన్నారు.